సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
గురువారం, 27 నవంబర్ 2025
పేజీలు 19








# ఆసుపత్రికి సైబర్ నేరగాళ్ల గండం..

## ఆసుపత్రిలో పెద్ద ఎత్తున ఘటనలు

మేల్కొని అధికార యంత్రాంగం..

చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

డేటా లీకేజీ పై సర్వత్ర అనుమానాలు విమర్శలు

అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సైబర్ నెరగాళ్ల గండం దినదినాభివృద్ధి చెందుతోంది. ప్రధానంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నీ కేంద్రంగా చేసుకొని ఓ సైబర్ నేరగాడు తరచు తన సైబర్ కార్యకలాపాలను యదేచ్ఛగా చేస్తున్నాడు. ఏకంగా గతంలో ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి నగదు లబ్ధిదారుల అకౌంట్ కు జమ అవుతుందని నమ్మబలుకుతూ మోసం చేశాడు. అదేవిధంగా ఆపరేషన్ చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం ద్వారా నగదు జమ అవుతుందని అక్కడి రోగులను బురిడీ కొట్టించాడు.

అంతేకాకుండా ఇతర అంశాలనుకు సంబంధించి వారిని తప్పుదోవ పట్టించి వారి నుంచి భారీ మొత్తంలో నగదు ను తస్కరించాడు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరించడం పై వారిపైనే అనేక అనుమానాలు విమర్శలు వినిపిస్తున్నాయి.

### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అతనికి ఓ ఆయుధం..

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని తన ఆయుధంగా మార్చుకొని పో యువకుడు తన కార్యకలాపాలను కొనసాగిస్తున్నాడు. ఇందులో భాగంగా వరుసగా సైబర్ నేరాలకు పాల్పడుతూ ఇక్కడికి వచ్చే రోగులకు తీయనైన మాటలు చెబుతూ వారిని మోసం చేయడమే లక్ష్యంగా అత్యంత చాకచక్యంగా వ్యవహరిస్తూ వారి వద్ద నుంచి భారీ మొత్తంలో నగదను స్వీకరిస్తున్నాడు. తీరా వారు మోసపోయిన తరువాత పోలీసులను ఆశ్రయించిన ఫలితం దక్కని పరిస్థితి నెలకొంది.




02

అనంతపురం, మేజర్ న్యూస్




# వినమ్మ...విను..!

## ఈ కోర్టు కేసు ఫైల్ పైన సంతకం పెట్టు అని ఒత్తిడి..

నేను సెలవు పై వెళ్ళిపోతాను అన్న.. ఓ మహిళ సూపరింటెండెంట్ ఆవేదన..

రూ.30 లక్షల స్వాహా వ్యవహారం ఎవరి మెడకు చుట్టుకుంటుందో..?

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర పాలక సంస్థ లో తాజాగా చోటుచేసుకుంటున్న సంఘటనలు గతానికి మించి ఉంటుంటాయి. ఇదివరలో పావలా పనిచేస్తే రూపాయి బిల్లు పెట్టడం వంటి వాటి గురించి విన్నాం. ఇప్పుడు పనులే చేయని ఓ వ్యవహారంలో కాంట్రాక్టర్ పేరిట 30 లక్షలు పక్కదారి పట్టించిన వైనం న్యాయస్థానం కేసుల వరకు వెళ్ళింది. అంతే ఇంకేముంది.. ఆ కాంట్రాక్టర్ నా పేరు ఎందుకు వాడుకున్నారని ప్రశ్నిస్తూ ఉండడంతో ఏదోలా సర్ది చెప్పే ప్రయత్నం బెడిసి కొట్టింది. ఇప్పుడు నగర పాలక సంస్థలోని ఆ ఉన్నతాధికారి మహిళ సూపరింటెండెంట్ ను ఈ ఫైల్ కు సంబంధించిన నోట్ పై సంతకం పెట్టాలని ఒత్తిడి చేస్తుండడంతో ఎలాంటి టెండర్లు పిలవకుండా నిర్వహించిన శానిటేషన్ ఇంజనీరింగ్ ల పనుల విషయంలో తాను ఎలా సంతకం చేస్తానని.. అవసరమైతే సెలవు పై వెళ్లిపోతానని ఆమె ఒకటికి పలమార్లు

మిగతా 4లో



# అరటి పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**అనంతపురము కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఇటీవల కాలంలో రైతులు అరటి పంటకు సరైన గిట్టుబాటు ధర లేక అరటి పంటను ట్రాక్టర్ల సహాయంతో తొలగిస్తున్నారని పలు దినపత్రికలలో ప్రచురించిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ బుధవారం మండల కేంద్రంలోని గడ్డంనాగేపల్లి గ్రామపంచాయతీలోని అరటి పంట వేసి నష్టపోయిన రైతుల అరటి పంటను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం మార్కెట్లో అరటి ధర గిట్టుబాటు ధర లేక రైతులు చాలా నష్టపోతున్నారని, చివరికి పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రాలేదని, పంట పెట్టుబడి కోసం కొందరి ప్రైవేటు వ్యక్తుల దగ్గర తీసుకున్న రుణాలను ఏ విధంగా చెల్లించాలో తమకు అర్థం కావడం లేదని రైతులు తీవ్ర ఆవేదన చెందారు. అరటి పంట పండించడానికి సంవత్సరానికి ఎంతవరకు డబ్బు ఖర్చవుతుంది? పంటకు ధరలను ఏ విధంగా నిర్ణయిస్తున్నారు? తదితర విషయాలను రైతులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. రైతులకు జరిగిన నష్టాల వివరాలను సేకరించి, ఒక నివేదికను తయారుచేసి సంబంధిత శాఖ సిబ్బందికి చేరవేసి అరటి రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా ప్రయత్నం చేస్తానని కలెక్టర్ తెలిపారు. అరటి పంటకు సంబంధించిన కొన్ని మెలకువలను జిల్లా హార్టికల్చర్ అధికారి రైతులకు పలు సూచనలను సూచించారు. పంట సమయంలో మందులు ఎలా వాడాలి అలాగే వాటి ఎలా సద్వినియోగం చేసుకోవాలన్న విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మండల తహసీల్దార్ కే అరుణకుమారి, జిల్లా హార్టికల్చర్ అధికారి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.




అరకోటి కాజేసి అడ్డగోలు వాదనలు..

తీసుకొన్న డబ్బు ఇవ్వమని అడిగితే బెదిరింపుల పర్వం...

ఔనా.. తమకేమీ తెలియదే అంటూ తప్పుకుంటున్న అధికార వర్గం..


ఇదీ.. మెడికల్ కళాశాలలో త్రీ ఇడియట్స్ వ్యవహారం..

# ఎమోషనల్ బ్లాక్ మెయిల్..

అనంతపురం మెడికల్ కళాశాలలో వివిధ విభాగాలకు సంబంధించి దాదాపు 36 మంది ల్యాబ్ టెక్నీషియన్ లో విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే.. వీరిలో తెలివి మీరిన ముగ్గురు ఈజీ మనీ సంపాదించాలని పక్క ప్లాన్ వేశారు. బయట వ్యక్తులను మోసం చేయడం కష్టమని అనుకున్నారో ఏమో కానీ..

తమ సహచర ల్యాబ్ టెక్నీషియన్లకే డబ్బు పోటు పొడవాలని నిర్ణయించారు. ఇంకేముంది.. అనుకున్నదే తడవుగా.. తమకు అప్పటి అధికార వైసిపి మంత్రులతో పాటు విజయవాడ స్థాయిలో పలుకుబడి ఉందని నమ్మ పలికారు. ఒక్కొక్కరు రూ.75వేల నుండి లక్షన్నర రెండు లక్షల వరకు తమకు అందజేస్తే..

04




**అనంతపురం, మేజర్ న్యూస్**

ల్యాబ్ టెక్నీషియన్ల ఉద్యోగాలు పర్మినెంట్ చేయిస్తామని ఆశ చూపారు. సహచర ల్యాబ్ టెక్నీషియన్లు కావడంతో ఆలి మెడలో తాళి కూడా తాకట్టుపెట్టి కొందరు ఈ నయవంచకులకు సర్వం ధారపోశారు.




## భారత రాజ్యాంగం మనందరికీ స్ఫూర్తిదాయకం

### ఘనంగా భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం

**విడపనకల్, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం భారత పౌరులుగా మనందరికీ స్ఫూర్తిదాయకమని, రాజ్యాంగ స్ఫూర్తిని భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీడీవో రాధాకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో సత్యబాబు, ఏవో భాస్కర్ బాబు అన్నారు. విడపనకల్ గ్రామ పంచాయతీలో బుధవారం పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భారత రత్న బిఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించడం గొప్ప వరంగా భావించాలన్నారు. దేశంలో రాజ్యాంగం స్ఫూర్తిగా పాలన సాగుతోందని, ప్రతి ఒక్కరికి సమాన హక్కులతో పాటు బాధ్యతలు కల్పించడం మనందరి అదృష్టంగా గుర్తు చేశారు. రాజ్యాంగ విలువలను మనందరం గౌరవించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచ సూత్రాలు లాభసాటి సాగుకు భరోసా



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** శాస్త్రీయ వ్యవసాయంలో పంచ సూత్రాలు అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం రైతన్నా – మీకోసం కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, పంచ సూత్రాలు లాభసాటి సాగుకు భరోసాని మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. బుధవారం మండలంలోని గడేకల్లులో రైతన్నా – మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ రైతులు విజయ్ చౌదరి, ఎర్రి స్వామి వ్యవసాయ కుటుంబాలను కలిసి ప్రభుత్వం రైతులకు చేస్తున్న సేవలను వివరించారు. ఆధునిక వ్యవసాయంలో రైతు పంచ సూత్రాలను అనుసరించి తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించే పంట ఉత్పత్తులపై దృష్టి సారించాలన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ప్రభుత్వ మద్దతు లాంటి విషయాల పట్ల అవగాహన కల్పించారు. పశు సంవర్ధక శాఖ అమలు చేస్తున్న పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అశోక్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ శర్మాస్ వలి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిది

### చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాణంలో డా బిఆర్ అంబేద్కర్ పాత్ర మరువలేనిదని వజ్రకరూరు మండలం చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ అన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గ్రామంలోని సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగదీష్ మాట్లాడుతూ రాజ్యాంగము ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజాకీయ, పరిపాలన పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని పేర్కొన్నారు. అంతేకాకుండా దేశంలో కోట్లాది మంది ప్రజలకు విద్య, వైద్య సదుపాయాలు హక్కుగా పొందే అవకాశంతో పాటు అనేక పరిపాలన, రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కులు రాజ్యాంగ నిర్మాతలు దేశ ప్రజలకు కల్పించారన్నారు. భారత రాజ్యాంగము నిర్మాణంలో అంబేద్కర్ నిర్వహించిన పాత్ర మరువలలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, డిజిటల్ అసిస్టెంట్ హనుమేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ చిరంజీవి, ఆరోగ్య కార్యకర్తలు వరలక్ష్మి, పావని, ఆశా కార్యకర్తలు లింగమ్మ, ధనలక్ష్మి, మల్లిక క్లాప్ మిత్రులు నెట్టికల్లు, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఆసుపత్రికి సైబర్ నేరగాళ్ల గండం...

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే లక్షల రూపాయల ను అక్కడి రోగులనుంచి స్వీకరించినట్లుగా పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా ఆరోగ్యశ్రీ డబ్బులు పడతాయని కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందని సదరం సర్టిఫికెట్లకు సంబంధించి పర్సంటేజీని పెంచి అందిస్తానని చెబుతూ వారిని నిత్యం మోసాలకు గురి చేస్తున్నాడు. ఇంత తతంగం జరుగుతున్న అధికార యంత్రాంగంలో మాత్రం ఎలాంటి స్పందన రాకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారి వెనుక ఉండి నడిపిస్తున్న వారు ఎవరనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోనే అతనికి సహాయ సహకారాలను అందిస్తున్నారా అనే అనుమానాన్ని పెద్ద ఎత్తున వ్యక్తం చేస్తున్నారు. అతని వెనుక ఉండి నడిపిస్తున్న ఆ దుష్టశక్తిని ఆసుపత్రి నుంచి తరిమికొట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఆసుపత్రి వివరాలు అతని చేతికి.. :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించి రోగుల పూర్తి వివరాలను సేకరిస్తున్న ఆ అగంతకుడు వారి సమాచారాన్ని ఎలా సేకరిస్తున్నాడు అనేది ప్రస్తుతం పెద్ద ఎత్తున ఉత్పన్నమవుతున్న ప్రశ్న. ఇందుకు సంబంధించి సంబంధిత ఉన్నతాధికారుల కనుసన్నలలోనే ఈ వ్యవహారం కొనసాగుతోందా అంటూ అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా రోగుల వివరాలతో పాటుగా వారి ఫోన్ నంబర్ను స్వీకరించిన తర్వాత వారికి ఫోన్ చేసి మొత్తం వ్యవహారాన్ని ఫోను ద్వారానే నడుపుతున్నాడు. డబ్బులు చెల్లించిన తర్వాత ఆ నంబర్ను పూర్తిగా మార్చేసి వ్యవహారాన్ని అత్యంత చాకచక్యంగా చక్కబెడుతున్నాడు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన డేటా అతనికి ఎలా అందుతోందో ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. దీని వెనుక ఉండి అతనికి సహకరిస్తున్న ఆ దుష్టశక్తి ఎవరు అంటూ ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ ఇతనిని అరెస్టు చేసి చేతులు దులుపుకున్నారు. కానీ అతను తన కార్యకలాపాలను మాత్రం ఏ మాత్రం మార్చుకుండా తిరిగి కొనసాగిస్తున్నాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే అమాయకుల ఆర్థిక లావాదేవీలతో చెలగాటం ఆడుతూ వారి నుంచి భారీ మొత్తంలో నగదులను అపహరిస్తున్నాడు. ఇలాంటి వారికి సహకరిస్తున్న వారు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే కీలకంగా వ్యవహరిస్తున్నారని అనుమానిస్తున్నారు. ఇలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసులను పెద్ద ఎత్తున కోరుతున్నారు.

## ప్రజావేదికలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన టిడిపి నాయకులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** దేశ ప్రజలందరూ న్యాయం, సమన్వత్వం అందిస్తూ, భారత రాజ్యాంగం నిర్మత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి నాయకులు నివాళులర్పించారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాలు మేరకు పట్టణంలోని, అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి, ప్రజా వేదికలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చౌలం మల్లికార్జున, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గోళ్ళ లక్ష్మీదేవి, నారాయణ కొల్లారప తదితరులు మాట్లాడుతూ దేశ ప్రజలందరూ, సమన్యాయం కల్పిస్తూ, భారత రాజ్యాంగం ఆమోదించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి నివాళులర్పించడం మా అదృష్టం అన్నారు. అనంతరం ప్రజా వేదికలో రాజ్యాంగ దినోత్సవ ఘనంగా టిడిపి నాయకులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ లక్ష్మీదేవి, ఉప చైర్మన్ రాజశేఖర్, కన్వీనర్లు చర్మాస్ వలి, గోళ్ల వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సుబ్రహ్మణ్యం షష్ఠి



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్** రాయదుర్గం మండలం మల్ల పురం గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వద్ద కొలువై ఉన్న నవ నాగుల వద్ద సుబ్రహ్మణ్యం షష్టి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా అలయ్ కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీ రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో అర్చకులు శ్రీలక్ష్మి సమేత నరసింహ స్వామి లకు ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం పుష్పాలంకరణ నైవేద్యం పూజలు నిర్వహించారుకార్తీక మాసం వసంత ఋతువు శ్రావణ నక్షత్రం లో వచ్చే సుబ్రహ్మణ్యం షష్ఠి నిజరుపుకున్నారు నాగులకట్ట వద్దు కొలువై ఉన్న నవనాగుల విగ్రహాలకు సుబ్రహ్మణ్యం షష్ఠి సందర్బంగా పంచామృతా అభిషేకం పుష్పలంకరణ గవించారు మహామంగలహారతి తీర్థ ప్రసాద్ వినియోగం గావించారు ఈ కార్యక్రమం లో కమిటీ అధ్యక్షులు బి ఎన్ తిప్పే స్వామి ఉపాధ్యక్షులు ధరన్నా సభ్యులు సత్యనారాయణ.జి ఎన్ నర్సింహులు గురురాఘవేంద్ర, గురునాథ్ రామిరెడ్డి ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని గార్లదిన్నె మండలంలో ఈనెల 27, 28 తేదీలలో రైతు సంఘం 13వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని గనే నాయక్ భవన్ లో నిర్వహించిన సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు వి శివారెడ్డి, బి హెచ్ రాయుడు, జిల్లా కమిటీ సభ్యులు చెన్నారెడ్డి, వలీ, సంజీవరెడ్డి ,వెంకట కొండ కలిసి మాట్లాడుతూ రైతు సంఘం జిల్లా మహాసభలకు రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు వి రాంభూపాల్, జిల్లా రైతు సంఘం నాయకులు, జిల్లా నలుమూలల నుండి రైతు ప్రతినిధులు పాల్గొంటారని వివరించారు. ఈ మహాసభలో జిల్లాలోని రైతాంగ సమస్యలపై పంటలో గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంఘం జిల్లా మహాసభల సందర్భంగా 27న గార్లదిన్నెలో ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందని, జిల్లాలో ఉన్న రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా 76 రాజ్యాంగ దినోత్సవం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనములో బుధవారం 76వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున, తిప్పేస్వామి కృష్ణయ్య చౌదరి పాండురంగ, అంజన్నప్ప, నాగరాజు, విజయ్ కుమార్, రామాంజనేయులు ఇలియాజ్ లు మాట్లాడుతూ ప్రపంచంలోనే 60 దేశాలలోని అధ్యక్ష పరిపాలన, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, నియంతృత్వ పరిపాలన, రాచరిక పరిపాలనలోని వివిధ రాజ్యాంగాలను రాజ్యాంగ పరిషత్ లోని మేధావులు పరిశీలించి, అనేక జాతులు, మతాలు కులాలు, వివిధ వర్గాలు, సంస్కృతులు కలిగిన భారతదేశానికి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం తగినదిగా భావించి 1949వ సంవత్సరం నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ పరిషత్తుచే ఆమోదించబడినది. శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయం చేసుకుంటూ పరిపాలన సాగించాలని, రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు, బాధ్యతలు, ఆదేశ సూత్రాలు పొందు పరచడం జరిగింది. ఎలక్షన్ కమిషన్ మరియు న్యాయ వ్యవస్థ స్వతంత్ర కలిగి ఉంటాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధులు, కేంద్ర రాష్ట్రాల మధ్య రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చెలరేగే జలవివాదాలు. భూ వివాదాలు వాటి పరిష్కార మార్గాలు సూచించబడ్డాయి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని రాష్ట్రపతిని కూడా అభిసంసించే విధానము కూడా పొందుపరచి ఉంది. ప్రజామోదం పొందిన సామాన్యుడు కూడా ప్రజా ప్రతినిధి, ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రిగా ఎన్నుకోవడానికి రాజ్యాంగము అవకాశం ఇచ్చింది. తరతమా బేధాలు, హెూదాలు పాటించకుండా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ప్రసాదించబడింది. నిస్వార్థంగా పనిచేసే ప్రజా సమస్యలపై పోరాడే ప్రతినిధులను ఎన్నుకోవాలని కోరింది. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, భగవాన్ దాస్, కృష్ణమూర్తి, వన్నూరు స్వామి, అంపన్న, నరసింహులు, తిమ్మన్న, ఫక్రుద్దీన్, లక్ష్మప్ప, చంద్రశేఖర తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు రైతుల ఉసురు తగలకుండా పోదు



**బొమ్మలహాల్, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు బొమ్మనహాల్ మండలం గోనెహాల్ హెచ్.ఎల్.సి కాలువ వద్ద నష్టపోయిన అరటి తోటలను బుధవారం పరిశీలించారు. మెట్టు విశ్వనాథ్ రెడ్డి మాటాడుతూ ఏపీలో రైతుల పరిస్థితి దారుణంగా తయారైందని, గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒక టన్ను అరటి, ధర రూ.30వేలకు పోయేది, అరటి ఎక్స్ పోర్ట్ కోసం రైలు నడిపిన ఘనత జగన్మోహన్ రెడ్డిదని, గత వైఎస్సార్సీపి ప్రభుత్వంలో అవార్డులు తీసుకొన్నారు, ఇప్పుడు ఆ ఊసే లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వానికి రైతుల గోడు పట్టించుకోవడం ఇష్టం లేకుండా పోయింది. రైతులపై ప్రేమ లేదు కరుణ లేదంటూ కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. రాయదుర్గం నియోజకవర్గం యువ నాయకుడు వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ కార్య అనంతపురం జిల్లా పంచాయతీరాజ్ విభాగ కమిటీ ఉపాధ్యక్షులు వెంకటాక్షి పతి రెడ్డి, స్థానిక రైతులు, మండల బూత్ కన్వీనర్ పి రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అనుబంధ విభగాల అధ్యక్షులు ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ తలుపులు మూసి వేయడం అమానుషం

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణానికి సమీపంలో బొమ్మక్క పల్లి గ్రామంలో 1973 ఆ ప్రాంతంలో శ్రీ సర్వేశ్వరానంద స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వరి ఆలయము నిర్మించబడి అమ్మ వారిని ప్రతిష్ఠించడం జరిగినది. అప్పటి నుండి ఆలయం విస్తృత ప్రాచుర్యం పొంది ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ప్రాంతాలలో పెద్ద ఎత్తున భక్తాదులు పొందివున్న ఆలయం ఇది. ఈ దేవస్థానంలో పండుగలు, పర్వదినాల యందు అమ్మవారికి విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు, దుర్గా నవరాత్రుల సమయం లో పెద్ద ఎత్తున నవరాత్రి ప్రత్యేక పూజలు జరుపుతూ అమ్మవారి రథోత్సవ మును అంగరంగ వైభవంగా జరపడం ఇక్కడ విశేషం. పండుగలు, పర్వది నాల యందు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు అమ్మవారిని కొలుస్తారు. ఈ దేవస్థానంలో సుమారు 30 ఏళ్ళ నుండి శ్రీ అంకిరెడ్డి అను వారు అర్చకులుగా భూధ్యతలు నిర్వహిస్తూ అమ్మవారికి నిత్య పూజా కైంకర్యాలు చేస్తూ వున్నారని, ఇటీవల దేవస్థానం ట్రస్ట్ సభ్యుల మధ్య జరిగిన వివాదం వల్ల అమ్మవారి ఆలయ తలుపులు మూసివేసి అమ్మవారికి నిత్య పూజ కైంకర్యాలు ఆపి వేయడం జరిగిందని ఆ దేవస్థానం అర్చకులైన అంకి రెడ్డి విశ్వ హిందూ పరిషత్ దృష్టికి తీసుకురావడం జరిగినది. అయితే వివాదమేదైనా సరే ఆలయ తలుపులు మూసివేయడం



సబబు కాదని, భక్తుల మనోభావాలు దెబ్బ తింటున్నాయని, హిందువుల భక్తిశ్రద్ధలపై దీని ప్రభావం చూపుతుందని విశ్వ హిందూ పరిషత్ భావిస్తున్నదని విశ్వ హిందూ పరిషత్ తాలూకా అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ తెలియజేశారు. ప్రస్తుత దేవస్థానం ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అయిన శ్రీ మాతా పరావిద్యానంద గిరి (రాజరాజేశ్వరి) వెంటనే దేవస్థానం తలుపులు తీయించి నిత్యపూజ కైంకర్యాలు జరిపించాలని భక్తుల తరపున విశ్వ హిందూ పరిషత్ తెలియజేస్తున్నదని అధ్యకులు మద్దిలేటి సత్య నారాయణ తెలిపారు. ఎంతో ప్రాచుర్యం పొందిన మరియు విస్తృతంగా భక్తులు కలిగిన శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానము తలుపులను వెంటనే తెరిపించాలని లేనిపక్షంలో విశ్వ హిందూ పరిషత్ సదరు ఆలయ భక్తులతో కలిసి తలుపులను తీయించి ఆలయాన్ని భక్తులకు మరియు ప్రజలకు పూజ కైంకర్యాలు నిర్వహించు కోవడానికి అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులను విశ్వ హిందూ పరిషత్ హెచ్చరిస్తున్నదని విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు మద్దిలేటి సత్య నారాయణ తెలిపారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ తాలూకా కార్యదర్శి మాదుగొండే మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం కళాశాల సెమినార్ హాల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.. ఎందరో మేధావులు కలిసి మనకు గొప్ప రాజ్యాంగాన్ని అందించారని తెలియజేశారు. స్వేచ్ఛ, సమాన త్వం, సమాన అవకాశాలు మన రాజ్యాంగం ఇచ్చిన ఫలాలని పేర్కొన్నారు. ఇటువంటి గొప్ప రాజ్యాంగాన్ని సంరక్షించుకుంటూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ వంటి మేధావులు ఎంతో దూరదృష్టితో రాజ్యాంగం రూపొందించారని కళాశాల వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు తెలియ జేశారు. దాదాపు 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గనిర్దేశనం చేస్తోంద న్నారు. అంతకుముందు కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులను చైతన్యపరిచేలా జన విజ్ఞాన వేదిక సభ్యులు పాటలను ఆలపించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సభ్యులు, కళాశాల వివిధ విభాగాధిపతులు జయలక్ష్మి, బాలాజీ, సుధాకర్, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు, ఇతర అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బి.ఎల్.ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన తహసిల్దార్



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లకు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఉషారాణి మాట్లాడుతూ కార్యాలయంకు వచ్చే ప్రతి వ్యక్తి సమస్యను పరిష్కరించి కృషి చేయాలన్నారు. అలాగే రైతు రుణాల విషయంపై జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఎల్వోలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముద్దలాపురంలో రైతన్న మీకోసం..

### మండల వ్యవసాయ అధికారి శుభకర్ ..



**కూడేరు మేజర్ న్యూస్:** మండలపరిధిలోనిముద్దలాపురం గ్రామం నందు బుధవారం రైతన్న మీకోసం ఇంటింటా కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయ సహాయ సంచాలకులుఅల్తాఫ్ అలీ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు వివిధ రకాల సంక్షేమ పథకాలు రైతులకు తెలియజేశారు.వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో రైతులకుఅందజేయబడుతున్న పథకాలను గురించి వివరించడం జరిగింది. రైతులు వ్యవసాయ శాఖను ఉపయోగించుకొని పంట యొక్క స్థితిగతుల గురించి మార్కెట్ వివరములు బిందు సేద్యం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి శుభకర్ , ఏఈఓ లు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మురళి, స్థానిక గ్రామ తెదేపా నాయకులు ముద్దలాపురం రైతులు,ఎంపీ ఈవో నజరీన్,పాల్గొనడం జరిగింది.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

### గుమ్మగట్ట మండల కన్వీనర్ కాలువ సన్నన్న



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ,కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుమ్మగట్ట మండల కేంద్రంలో 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా, బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్నికి పూలమాల వేసి నివాళులర్పించిన గుమ్మగట్ట మండల కన్వీనర్ కాలువ సన్నన్న మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాణానికి ప్రాణ త్యాగం చేసిన మహానుభావుల విలువలు, భావాలు ప్రతి పౌరుడి జీవితానికి దారిదీపమని తెలిపారు. సమాజ సమానత్వం, విద్య, అవకాశాలుప్రతి ఒక్కరికీ అందేలా పనిచేయడం మన బాధ్యత అని పేర్కొని ప్రతిజ్ఞ చేపించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ రజక్ వలి, ఆర్ఐ రామాంజనేయులు మాజీ మండల కన్వీనర్ గిరిమల్లప్ప, గుమ్మగట్ట సర్పంచ్ విజయలక్ష్మి, వీరపురం సర్పంచ్ నాగరాజు, సత్యనారాయణ, పైదొడ్డి రాజు,యస్సిసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నక్రిష్ణ,ఐటీడీపీ మండల అధ్యక్షులు రవిచంద్ర, పిడి వన్నురప్ప, లోకేష్,రామంజి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్యం లో రైతన్న మీకోసం కార్యక్రమం

### మండల జాయింట్ సెక్రెటరీ కల్యం తిప్పేస్వామి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవలో భాగంగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని మండలంలోని కల్యం గ్రామంలో తెదేపా సీనియర్ నాయకుడు , మండల జాయింట్ సెక్రెటరీ తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఇంటింట తిరుగుతూ రైతన్న మీకోసం కరపత్రాల పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ కూటమి సర్కార్ అధికారంలో వచ్చిన తర్వాత రైతులకు అన్నదాత సుఖీభవ నగదును రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భంలో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తోందని తిప్పేస్వామి అన్నారు.. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బంకు పరమేశ్వర , మాజీ సర్పంచ్ పరమేశ్వర,పంచర గంగన్న, జైరాం, హనుమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

### - రూ. 12,500నగదు స్వాధీనం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని బుగ్గ గ్రామ శివారు ప్రాంతంలో అల్ట్రాటెక్ ఫ్యాక్టరీ సమీపంలో పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. దాడుల్లో భాగంగా ఏడుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ. 12,500 నగదు స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేసినట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## 28న మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మహాత్మ జ్యోతిబాపూలే 135వ వర్ధంతిని ఈనెల28న జిల్లా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఉదయం 10 గంటలకు పూలే విగ్రహానికి పూలమాలలతో నివాళులు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు తరలిరావాలని కోరారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి ఎమ్మార్వో రజక్ వలి

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** బుధవారం గుమ్మగట్ట మండలం రెవెన్యూ కార్యాలయంలో జాతీయ భారత రాజ్యాంగ దినోత్సవం రూపొందించిన బాబాసాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగ సభ సభ్యులకు మన గౌరవపూర్వక నివాళులు. అర్పించారు . ఈ



సందర్భంగా తహసీల్దార్ రజక్ వలి మాట్లాడుతూ సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రా తృత్వం వంటి విలువలను కాపాడుతూ, బాధ్యతతో మన పౌర హక్కులను నిర్వర్తించుకుందాం అంటూ భారత రాజ్యాంగం దేశ ప్రజలందరి సమాన త్వం, స్వేచ్ఛ మరియు న్యాయాన్ని ప్రసాదించింది ఈ రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అని రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ దేశ సమైక్యతను, సమగ్రతను కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది. భారత జాతీయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి, ఆర్ ఐ రామాంజనేయులు, రీ సర్వేయర్ రఘు, వీఆర్వోలు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి



**రొద్దం మేజర్ న్యూస్ :** మన భారత రాజ్యాంగం మహోన్నతమైనదని రాజ్యాంగ స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని తహసిల్దార్ విజయ్ కుమారి, ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అధికారులు తెదేపా నాయకుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోదదినం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రపంచంలో కెల్లా మన భారతదేశ రాజ్యాంగం ఎంతో గొప్పదని భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్ చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు తెదేపా నాయకులు ఎస్సీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానము

### కసాపురం (గ్రా), గుంతకల్లు (మం), అనంతపురము (జిల్లా).

ఆర్.సి.నెం.ఇ/96/2021 తేది:25.11.2025

ఆలయ హక్కుభుక్తములో గల పవమాన కళ్యాణ మండపం నందు ఈ క్రింద తెలిపిన పనులకు షీల్డు టెండర్లు & ఆన్‌లైను టెండర్లు కోరబడుచున్నవి.

| వ. నెం. | పని వివరములు | అంచనా విలువలు | ధరావత్తు రూ. 2.5% | పనిని పూర్తి చేయుకాలము |
|---|---|---|---|---|
| 1. | ఎలక్ట్రిఫికేషన్ పనులు | 3,50,000.00 | 8,750.00 | 1 నెల |
| 2. | ఫ్లోరింగ్, పెయింటింగ్, శానిటరీ పనులు | 9,90,000.00 | 24,750.00 | 2 నెలలు |
| 3. | మైనర్ రిపేర్ పనులు | 10,00,000.00 | 25,000.00 | 1 నెల |

| | | |
|---|---|---|
| టెండరు షెడ్యూలు ధర ఒకటికి | రూ.5,000/- | |
| టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తు చేసుకొను చివరి తేది | 07-12-2025 | సా॥ గం॥ 5:00 వరకు |
| టెండరు షెడ్యూలు జారీ చేయు తేది | 08-12-2025 | ఉ॥ గం॥ 10:00 నుండి |
| | 09-12-2025 | సా॥ గం॥ 5:00 వరకు |
| టెండరు షెడ్యూలు దాఖలు చేయు తేది | 10-12-2025 | మ॥ గం॥ 01:00 లోపు |
| టెండరు షెడ్యూలు తెరచు తేది | 10-12-2025 | సా॥ గం॥ 05:00 గం॥లకు |

పై పనులకు ఆసక్తి గల వారు దరఖాస్తుతో పాటు షెడ్యూలు ధర మరియు ప్రథమ ధరావత్తు మొత్తమును కార్యనిర్వహణాధికారి శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవస్థానము, కసాపురము వారి పేరున డి.డి.లను, క్లాస్ 5 మరియు ఆపై గల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, జి.ఎస్.టి., ఇన్ కమ్ ట్యాక్స్‌వగైరా సర్టిఫికెట్స్ విడివిడిగా జతపరచవలెను. మరియు ఆన్‌లైన్ టెండరు నందు పాల్గొన దలచినవారు వివరములు కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.apeprocurcment.gov.in(or)https:// tender.apeprocurement.gov.in నందు చూడగలరు. ఇతర వివరముల కొరకు ఫోన్ నెం. 9491000655 ద్వారా కాని, కార్యాలయము పనిచేయువేళలలో సంప్రదించి కాని తెలుసుకొన వచ్చును.

సం/- ఎమ్.విజయరాజు
డిప్యూటీ కమీషనరు & కార్యనిర్వహణాధికారి

## "భారత రాజ్యాంగం జీవన గమనాన్ని ప్రతిబింబించే సాధనం.."



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: జీవన గమనాన్ని ప్రతిభింబించే గొప్ప సాధనం మన భారత రాజ్యాంగం అని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డిఆర్ఎం గుప్తా భారతదేశ ప్రజలమైన తాము భారతదేశ సార్వభౌమత్వాన్ని, సామ్యవాద,లౌకిక, ప్రజాతంత్ర, రాజ్యాంగానికి లోబడి పనిచేస్తామని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. పౌరుడికి ప్రాథమిక, పౌర హక్కులను, బాధ్యతలను కల్పించిందని రాజ్యాంగ ఆవిర్భావం, విశిష్టతలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో డి పి ఒ హెచ్ ఎల్ ఎన్ ప్రసాద్ ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు,సీనియర్ సబార్డినేట్లు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌కు ఇద్దరు విద్యార్థులు ఎంపిక



అనంతపురం, మేజర్ న్యూస్ : ఈనెల 27 నుండి నంద్యాల జిల్లా అహోబిలంలో జరిగే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 బేస్ బాల్ అనంతపురం జిల్లా జట్టుకు శింగనమల మండలం పెరవలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థులు బి.రాఘవేంద్ర, జి. సంతోష్ ఎంపికైనారు. అలాగే ఈనెల 28 నుండి 30 వరకు పల్నాడు జిల్లా నరసరావుపేట నందు జరిగే రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్ బాల్ అండర్ 17 , అనంతపురం జిల్లా జట్టుకు 9వ తరగతి విద్యార్థి ఎం.ధనుష్ ఎంపికైనారు. వీరి ఎంపికపట్ల పాఠశాల హెచ్.ఎం హరినాథ్, పి.డి నరసింహా రెడ్డి, పాఠశాల సిబ్బంది. ఎస్.ఎం.సి. ఛైర్మన్ వరదరాజులు అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్రస్థాయిలో మరింత రాణించి జాతీయ జట్టుకు ఎంపికవ్వాలని కోరారు.

## నూతన తహశీల్దార్ కార్యాలయం ప్రారంభం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల కేంద్రంలోని స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాలను మరమ్మత్తులు చేయించి నూతన తహసిల్దార్ కార్యాలయంను ఆర్డిఓ, తహసిల్దార్, నాయకులు పాల్గొని మండల తహసిల్దార్ ఛాంబర్లో పూజలు నిర్వహించి నూతన తహసిల్దార్ కార్యాలయంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత బాబు, తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏవో పృథ్వీ సాగర్ డిప్యూటీ తహసిల్దారు మధుసూదన రావు, గురుబ్రహ్మ, ఆర్ ఐ నగేష్ బాబు టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు తిప్పయ్య, ఎంపీపీ పెద్దన్న,టిడిపి మండల కన్వీనర్ ప్రసాదు, తగ్గుపర్తి రాధాకృష్ణ, సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, నాయకులు సునీల్, మండల స్టోర్ డీలర్లు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ కార్యాలయానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో మరమ్మత్తులు, కార్యాలయం బదిలీ చేయడం జరిగింది. ఈ కార్యాలయం రూపురేఖలను మార్చుడానికి కృషి చేసిన టిడిపి నాయకులు మల్లికార్జున మరియు పెద్ద తిప్పయ్య లను పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సన్మానించారు.

## మాక్ అసెంబ్లీలో విద్యార్థి



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలంలోని లింగదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని గంగోత్రి నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో మాక్ అసెంబ్లీలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జున ప్రధానోపాధ్యాయులు ఉజ్జినప్ప, లింగాధహల్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ శుభాకాంక్షలు తెలిపారు.

# చెత్తకు నిలయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

**పర్యవేక్షించని అధికారులు**
**చెత్తను తరలించని శానిటేషన్ కాంట్రాక్టర్**
**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**





అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి చెత్తకు నిలయంగా మారింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో ఆసుపత్రి వ్యవహారం అత్యంత చట్టమయిందా మారడంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఆయా వార్డులలో కిటికీలలో పూర్తిగా పాన్ పరాగ్ నమిలి వూసిన ఆనవాళ్లు కూడా పెద్ద ఎత్తున కనిపిస్తున్నాయి. ఆయా వార్డులలో కనీసం చెత్తను తొలగించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారులు తమ కార్యాలయాన్ని వదలడం లేదు. కేవలం నామమాత్రపు విధులను నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటే చెత్తకు నిలయంగా మారిందంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ఆసుపత్రి ప్రాంగణంలోని చెట్లను కొట్టేశారు. కానీ వాటికి సంబంధించిన కొమ్మలను ఆకులను ఎక్కడికక్కడ వదిలేసి వెళ్లిపోయారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పూర్తిగా చెత్త మయంగా మారింది. పర్యవేక్షించాల్సిన వారు తమ విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ఆసుపత్రి మొత్తం చత్తమయంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్న వారికి మాత్రం ఎలాంటి బాధ్యత లేదని వ్యవహరిస్తున్నారు. అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్న వారు మాత్రం నిస్సిగ్గుగా కాంట్రాక్టర్ కు సంబంధించిన అనధికారిక గతంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తితో చెట్టాపట్టాల్ వేసుకొని తిరుగుతున్నారు. దీంతో సదరు కాంట్రాక్టర్ అందిస్తున్న మామూళ్ల మత్తులో తోగుతున్నామని వారు చెప్పకనే చెబుతున్నారు. కాంట్రాక్టర్ ఏమి చేసినా ఆసుపత్రిని పరమ చెత్త మయంగా తయారు చేసిన కూడా తమ కంటికి వారు అందిస్తున్న మామూలే కనిపిస్తున్నాయంటూ వారు చెబుతున్నారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పూర్తి చెత్త మయంగా మారిన తమకేమీ అభ్యంతరం లేదంటూ వారు వ్యవహరిస్తున్న తీరు సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. మామూళ్ల మత్తును వదిలి ఆసుపత్రి బాగుకు సహకరించాలని కోరుతున్నారు. దీనికి సూపర్ ఇంటెండెంట్ ఆర్ఎంవోలు అడ్మినిస్ట్రేటర్ల దౌర్భాగ్యమైన వ్యవహారానికి ఇదే నిదర్శనం.

## ఎమోషనల్ బ్లాక్ మెయిల్..

▸▸ మొదటి పేజీ తరువాయి




అంతే తమ బ్యాంకు ఖాతాలు గలగల మన్నాయని.. అక్కడితో ఈ ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లు ఉద్యోగ భద్రత విషయం గురించి మాట్లాడడం మానేశారు. ఇప్పటికే మూడేళ్లు గడిచిన ఇంతవరకు ఎలాంటి ఉలుకు పలుకు లేదు. దీంతో మోసపోయామని... గ్రహించిన కొందరు ల్యాబ్ టెక్నీషియన్లు ఆ ముగ్గురిపై ఒత్తిడి చేయడం ప్రారంభించారు. వైసిపి ప్రభుత్వంలో అప్పటి మంత్రుల పేర్లు చెప్పి జారుకున్న ఈ ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్ల పప్పులు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఉడకడం లేదు. అయినప్పటికీ.. ఎదురుదాడే వ్యవహార శైలిగా ఎంచుకున్న ఈ ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్ల పై దౌర్జన్య పర్వానికి దిగుతున్నారు.

**ఎమోషనల్ బ్లాక్మెయిల్..** డామిట్ కథ అడ్డం తిరిగింది. లక్షలకు లక్షలు అప్పులు చేసి ఇచ్చి వచ్చిన జీతం వడ్డీలకే సరిపోతుంది కొందరు ల్యాబ్ టెక్నీషియన్లు తమ వద్ద ఉన్న ఫోన్ పే స్క్రీన్ షాట్ ల ఆధారాలను బయటకు పెడతామని చెప్పడంతో నాలుక కరుచుకున్న ఆ ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లు ఒకరిపై ఒకరు నిందలు వేసుకునే నాటకానికి తెరదీశారు. విషయం కాస్త పత్రికలకు సైతం చేరడంతో పాత్రికేయులను సైతం ఎమోషనల్ బ్లాక్మెయిల్ చేస్తున్నారు. అరకోటి డబ్బు అప్పనంగా కాజేసి తిరిగి చెల్లించకుండా పదుల సంఖ్యలో ల్యాబ్ టెక్నీషియన్ల ఉసురు పోసుకుంటూ.. ఇప్పుడు నంగనాచి మాటలతో ఎమోషనల్ బ్లాక్ మెయిల్ కి పాల్పడితే సరిపోతుందా..?

**ఔనా.. తమకేమీ తెలియదే అంటూ తప్పుకుంటున్న అధికార వర్గం..**

మెడికల్ కళాశాలలో 36 ల్యాబ్ టెక్నీషియన్ లకు సంబంధించి అరకోటి చేతులు మారాయి అన్న విషయం ఇంతవరకు సదరు ఉన్నతాధికారులకు తెలియకపోవడం నమ్మశక్యమా..? మరి అదే వాస్తవం అయితే.. వీరి విధి నిర్వహణ.. సిబ్బందిపై పర్యవేక్షణ.. ఆ మాటకొస్తే అజమాయిషి ఏమాత్రం ఉందో అవగతం అవుతుంది. తప్పుకొనే ధోరణి మాని.. తప్పుడు పనులు చేసిన వారి భరతం పట్టి.. మోసపోయిన అమాయకులకు న్యాయం చేయకపోతే.. మెడికల్ కళాశాల అధికారుల పాత్రను కూడా అనుమానించాల్సి వస్తుందని అంటున్నాయి కళాశాల వర్గాలు.

## రాజ్యాంగ విలువల పరిరక్షణలో ప్రతి పౌరుడూ భాగస్వాములు కావాలి..

### జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: దేశ రాజ్యాంగ స్వీకరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించబడ్డాయి. భారత ప్రభు త్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు గురువారం జిల్లా లోని అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవానికి సంబంధించిన కార్యక్రమాలు ముమ్మరంగా జరిగినట్లు అధికారులు కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అందరూ కలిసి రాజ్యాంగ పీఠిక (ఉపోద్ఘాతం) పఠనం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. "భారత రాజ్యాంగం మన ప్రాథమిక హక్కులు, కర్తవ్యాలను నిర్దేశిం చడమే కాకుండా సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను కాపాడే మహత్తర పత్రం" అని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతల త్యాగాలు, రాజ్యాంగ రూపకల్పన లోని మహత్తు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడు నిబద్ధతతో పాటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప, సమగ్ర శిక్ష-అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజు, విద్యార్థులు, విద్యార్థినులు, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

## వినమ్మ...విను..

▸▸ మొదటి పేజీ తరువాయి




చెబుతున్నప్పటికీ ఆ అధికారి మాత్రం వినమ్మ.. విను.. నేను చెప్పినట్టు చెయ్యి అని ఒత్తిడి చేయడం గమనార్హం. అయితే ఏంటా పనులు.. ఎవరు ఆ అధికారి.. రూ. 30 లక్షల స్వాహా వ్యవహారాన్ని ఎవరి మెడకు చుట్టాలని ప్రయత్నిస్తున్నారో అన్న ఆసక్తికర అంశాలతో నేటి దినపత్రిక సూర్యలో ఆధారపూరిత కథనం పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

## అంగన్వాడి కేంద్రాలకు ప్రీస్కూల్ కిట్‌లు పంపిణీ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మున్సిపాలిటీలో సెక్టర్ 2 లో ఐసిడిఎస్ సూపర్వైజర్ జే పద్మావతి ఆధ్వర్యంలో అల్లిపిరా గుడి సెంటర్ నందు సెక్టార్ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో భాగంగా ప్రీస్కూల్ కిట్ లను అంగన్వాడి కేంద్రాలకు సూపర్వైజర్ జే పద్మావతి అంగన్వాడి కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది.

## రాజ్యాంగ విలువల పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వాములై ముందుకు సాగాలి

**శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్**

**కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించిన 'రాజ్యాంగ దినోత్సవ' వేడుకలు**



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** దేశ రాజ్యాంగ స్వీకరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పుట్టపర్తి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు బుధవారం జిల్లాలోని అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవానికి సంబంధించిన కార్యక్రమాలు ముమ్మరంగా జరిగినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ నేతృత్వం లో అందరూ కలిసి రాజ్యాంగ పీఠిక పఠనం నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజే శారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ"భారత రాజ్యాంగం మన ప్రాథమిక హక్కులు, కర్తవ్యా లను నిర్దేశించడమే కాకుండా సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలు కాపాడే మహత్తర పత్రం" అని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాతల త్యాగాలు, రాజ్యాంగ రూపకల్పనలోని మహత్తు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ విలువలను ప్రతి పౌరుడు నిబద్ధతతో పాటించా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవరాజు, విద్యార్థులు, విద్యార్థినులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**"రైతన్న మీకోసం" కార్యక్రమంలో పాల్గొన్న జేసీ**



**ధర్మవరం రూరల్ నవంబర్ 26 మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని అమలు చేస్తున్న "రైతన్న మీకోసం" కార్యక్రమంలో భాగంగా.. గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ధర్మవరం మండలం పోతుకుంట గ్రామాన్ని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతు కుటుంబాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని పంచసూత్రాల అమలు, పంటల సంరక్షణ, విత్తన, ఎరువుల సరఫరా, వైఎస్సార్ రైతు భరోసా వంటి పథకాల ద్వారా సమగ్ర సాగు సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొని, ఆయా సమస్యలకు తక్షణ పరిష్కారాలు, సాంకేతిక సూచనలు, శాఖల అనుసంధానం గురించి అధికారులకు సూచనలు జారీ చేశారు. అలాగే రైతులకు నూతన వ్యవసాయ సాంకేతికతలు, ప్రకృతి వ్యవసాయం, పంట బీమా, నీటి నిర్వహణపై అవగాహన కల్పించారు. జిల్లాలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని జాయింట్ కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. రాము నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, పశుసంవర్ధక శాఖ శుభదాస్. ఏవో ముస్తఫా, ఆయా శాఖల అధికారులు, మహిళా సంఘాల నాయకులు, ఆదర్శ రైతులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ తో అస్వస్థత బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**జిల్లా వైద్య బృందానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశం**



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని బత్తినిపల్లి లో ఓ శుభకార్యంలో పాల్గొనీ కలుషిత ఆహారం తిన్న 20 మందికి వాంతులు, విరేచనాలు కావడంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తక్షణం స్థానిక గ్రామస్తులు, అక్కడున్న వైద్యులతో ఫోన్ ద్వారా జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కలుషితమైన పాయసం తిని వాంతులు , విరేచనాలతో అస్వస్థతకు గురైన బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అక్కడఉన్న వైద్యులకు ఫోన్ ద్వారా ఆదేశించారు. అలాగే జిల్లా వైద్య అధికారులు తక్షణం ఆ ప్రాంతానికి వెళ్లి అస్వస్థతకు గురైన బాధితులకు మెరుగైన వైద్యం అందించే లా చూడాలని సూచించారు. బాధితులకు ఎలాంటి ప్రాణాపాయం కలగకుండా జిల్లా వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తగిన నివారణ చర్యలు తీసుకోవాలని మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జిల్లా అడిషనల్ డీఎంహెచ్వో నాగేంద్రకు సూచించారు. ఈ ఘటన ఎందువల్ల జరిగిందో వారికి వాంతులు,విరేచనాలు కావడానికి కలుషిత ఆహారం లేక తాగునీరా ఇక ఏమైనా కలుషితం జరిగాయో క్షుణ్ణంగా పరిశీలన చేసి వాటిని ల్యాబ్ పంపి పరిశోధన చేయాలని ఎమ్మెల్యే అక్కడికి వెళ్ళిన వైద్య బృందానికి ప్రత్యేకంగా సూచించారు. బాధితుల త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే ఆదేశించారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలం లోని మాగే చెరువు పంచాయతీ గ్రామ సచివాలయం నందు బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని సర్పంచ్ బి. నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షుడు పూల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి ఉపన్యా సించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాయలసీమ రైతాంగానికి హంద్రీ నీవా ద్వారా కృష్ణా జలాలు గొప్ప వరం

**బుక్కపట్నం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం.**

**బుక్కపట్నం చెరువు జల హారతి కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**





**బుక్కపట్నం మేజర్ న్యూస్:** రైతులు బంగారు పంటలు పండించాలనే ఉద్దేశంతో వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను తీసుకొచ్చారని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం చెరువు పూర్తిగా నిండి మరువ పారుతున్న సందర్భంగా బుధవారం బుక్కపట్నం చౌడేశ్వరి దేవాలయం వద్ద బుక్క పట్నం చెరువు లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఏర్పాటుచేసిన జల హారతి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడారు. వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు కృష్ణా జలాలు అందించాలనే ఉద్దేశ్యంతో నాడు నందమూరి తారకరామారావు శ్రీకారం చుడితే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటిని ఆచరణలోకి తీసుకు వచ్చారని కొనియాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సుమారు 35 సార్లు కరువు వచ్చినట్లు లెక్కలు చెబుతున్నాయన్నారు. మారుమూల వెనుకబడిన ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకొచ్చి సస్య శ్యామలం చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు పోతున్నాడని తెలిపారు. బుక్కపట్నం చెరువు నీటి సామర్థ్యం 0.5 టీఎంసీ లతో జలకళ ఉందన్నారు. ఈ చెరువు కింద ప్రత్యక్షంగా 3వేల ఎకరాలు మరో 10వేల ఎకరాలు పరోక్షంగా ఆయకట్టు సాగులోకి వస్తోందని తెలిపారు. మాల్యాల ముచ్చుమర్రి నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాకు 25 టీఎంసీలు కృష్ణా జిల్లాలో వస్తున్నాయని అందులో 13 టీఎంసీ లు సత్యసాయి జిల్లా కు లభిస్తున్నాయని తెలిపారు. కృష్ణా జలాలు ద్వారా గొల్లపల్లి రిజర్వాయర్ బుక్కపట్నం చెరువు మారాల , చెర్లోపల్లి రిజర్వాయర్ తోపాటు 15 చెరువులు నింపామని అన్నారు. కృష్ణా జలాలు తో రైతులు బంగారు పంటలు పండించుకోవాలని సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని చెరువులను కృష్ణాజిల్లాలతో నింపుతామని తెలిపారు బుక్కపట్నం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డీపీఆర్ ప్రాజెక్టు తయారు చేయాలని బాబా శతజయంతి వేడుకలకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కు సూచించినట్లు తెలిపారు. గతంలో నీటి యుద్ధాలు చూశామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం రాకతో ప్రస్తుతం రాయలసీమలోభాగర్భ జలాల పెంపుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో అలాంటి పరిస్థితులు మారాయని గుర్తు చేశారు. రైతులు మంచి ఆరుతడి పంటలు వేసుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని పొందేల పంటలు సాగు చేసుకోవాలని సూచించారు . భవిష్యత్తులో బుక్కపట్నం చెరువును పర్యాటక రంగంగా తీర్చిదిద్దాలని ఉద్దేశ్యంతో చెరువులో జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టి కొండవైపున దేవాలయానికి రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. అనంతరం బుక్కపట్నం చెరువు నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా స్ల్యూయిజ్ గేట్ ఎత్తి ఆయకట్టుకు కాలువ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు సంజీవ రాయుడు బుక్కపట్నం మండల టిడిపి కన్వీనర్ మల్లి రెడ్డి , గంగాధర్ , టిడిపి జిల్లా నాయకులు సామకోటి ఆదినారాయణ, కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్లు రామకృష్ణ ,ఒలిపి శ్రీనివాసులు ,మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, బుక్కపట్నం సింగల్ విండో అధ్యక్షులు చెన్న కృష్ణ , టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ యశోద రాయుడు , లావణ్య , బాలు వెంకటనారాయణ రెడ్డి వెంకటసుబ్బారెడ్డి జనసేన నాయకులు దాసరి శ్రీనివాసులు,మంజు , టీడీపీ ,బిజెపి ,జనసేన కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యం, రాజ్యాంగం నిర్మాత, సమాన హక్కులు కల్పించిన మహనీయులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కదిరి డివిజన్ ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి రాంప్రసాద్ నాయక్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం పట్టణం లోని బాలికల స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ నందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివా ళులు అర్పించారు. సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం ముసైదాని 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించిందన్నారు. స్వాతంత్ర సమరయోధులు, న్యాయ నిపుణులు మేధావులు సభ్యులుగా ఉన్న రాజ్యాంగ సభ 1946 డిసెంబర్ 9వ తేదీన మొట్ట మొదటిసారి సమావేశ మైందన్నారు. తర్వాత 1083 రోజుల పాటు పనిచేసి సుదీర్ఘ చర్చలు జరిపి 1949 నవంబర్ 26వ తేదీన మన రాజ్యాంగం అమల్లోకి వచ్చింది అన్నారు.ఈ కార్యక్రమంలో జి వి ఎస్ పి ఎస్ విద్యార్థి సంఘం ప్రభాకర్ నాయక్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## చిగతుర్పి పంచాయతీ రైతులకు ఉలవలు పంపిణీ కార్యక్రమం

**గుడిబండ మేజర్ న్యూస్ :-** మండలం లో చిగతుర్పి గ్రామం ఉలవలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం ని కి తెదేపా మాజీ ఎంపీటీసీ భోజరాజు వ్యవసాయ అధికారి వీరేష్ సచివాలయం సిబ్బంది ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ కే తిమ్మన్న స్థానిక ముఖ్య నాయకులు రైతులు పాల్గొన్నారు.



# చిగిచెర్లలో సర్వే పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ చిగిచెర్ల గ్రామములో కొనసాగుతున్న రీ సర్వే గ్రౌండ్ ట్రూ థింగ్ కార్యక్రమాలను జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామములోని భూ సర్వే పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించడం తోపాటు ఆ గ్రామ ప్రజలు రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గౌడ్ నోటీసులు సక్రమంగా అందుతున్నాయా లేదా, రైతుల వద్ద ఉన్న పాస్ పుస్తకాలను కూడా తాము పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ జాయింట్ ఎల్పీఎంలు ఉంచకుండా నిర్దేశించిన గడువులోపే గ్రౌండ్ ట్రూ థింగ్ సర్వే పనులను పూర్తి చేయాలని అక్కడి అధికారులకు సిబ్బందికి వారు ఆదేశించారు. భూ రికార్డులలో ఎటువంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని తెలిపారు. రీ సర్వే పూర్తి అయిన తర్వాత ఆర్ఓఆర్ రైతులకు భూహక్కుల పరిరక్షణలో కీలక పత్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. భూ రికార్డుల స్పష్టతతో బ్యాంకు రుణాలు, సబ్సిడీలు, వివిధ ప్రోత్సాహక పథకాలకు రైతులు సులభంగా అర్హత సాధించే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో సురేష్ బాబు, డిప్యూటీ ఇన్స్పెక్టర్, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్లు, మండల, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఆటపాటలతో కూడా పాఠశాలను అభివృద్ధి చేయవచ్చు : ఎమ్మెల్యే

**క్రీడలలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినికి అభినందన...**





రామగిరి మేజర్ న్యూస్: కేవలం విద్య తోనే కాకుండా ఆటపాటలలో కూడా పాఠశాలను అభివృద్ధి చేయవచ్చు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. ఇటీవల కృష్ణాజిల్లా నూజివీడు నందు నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్ 17 బాస్కెట్బాల్ బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి రాష్ట్ర జట్టుకు ఎంపికై జాతీయస్థాయిలో ఆడబోతున్న రామగిరి మండలం పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి శ్రావ్యాను బుధవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వగ్రామం వెంకటాపురం నందు స్వగృహంలో అభినందించి శాలువాద సత్కరించారు. విద్యతోనే కాకుండా ఆటపాటలలో కూడా పాఠశాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు జి అరవింద్ మరియు జాతీయస్థాయిలో రాణిస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు జివారాది పి నరేష్ లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పి రామ్మూర్తి పి రవికుమార్ పి. పుల్లారెడ్డి మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలి..**

**ఎమ్మెల్యే పరిటాల సునీత**

రైతులకు అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సూచించారు. బుధవారం రామగిరి మండలంలోని మాదాపురం పంచాయతీ కొత్త గాదిగకుంట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ సమీపంలో ఉన్న అక్కమ్మ అక్కమ్మ గార్ల గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దాదాపు 5 ఎకరాల విస్తీర్ణంలో 500 చింతమొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా మొక్కలు నాటి నీరు పోశారు. అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పలువురు రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి వివరించారు. ప్రస్తుతం కొన్ని పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని మేము ప్రతి రైతు తరఫున ఆ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని రైతులందరికీ లాభం చేకూర్చేలా త్వరలో ఒక మంచి పథకాన్ని తీసుకురాబోతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు ,ఉపాధి హామీ అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతిని వేధించాడని దేహశుద్ధి..!

**వన్ టౌన్ పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ!!**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.ముజీబ్‌పై గుర్తు తెలియని గుర్తుతెలియని వ్యక్తులు దాడి మహిళల వేధింపుల ఆరోపణల కోణంలో దర్యాప్తు.అనంతపురం నగరం లోని పవర్ ఆఫీస్ సమీపంలోని అసిఫ్ చికెన్ సెంటర్ వద్ద ముజీబ్ అనే యువకుడిపై గుర్తు తెలియని , వ్యక్తులు దాడి చేసినట్లు సమాచారం. తీవ్ర గాయాలతో రక్తసిక్త స్థితిలో ఉన్న ముజీబ్‌ని అక్కడి వారే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.సంఘటన అనంతరం చికెన్ సెంటర్ యజమాని హండ్రెడ్ నంబర్‌కు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెంటనే స్పందించి అక్కడకు చేరుకున్నారు. అవుట్ పోస్టు పోలీసుల నుంచి సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు కేసును నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది.

**దాడి నేపథ్యం ఏంటి?**

ప్రాథమిక వివరాల ప్రకారం, ముజీబ్‌పై మహిళలను వేధించాడన్న ఆరోపణల నేపథ్యంలోనే కొంతమంది వ్యక్తులు దాడి జరిపినట్టు స్థానికంగా వినిపిస్తున్నది. అయితే ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ ఇంకా వెలువడలేదు. దాడి చేసిన వారిలో ఎవరు?, నిజానికి కారణం ఏమిటి? అనే అంశాలపై పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.ముజీబ్ ఆరోగ్యం ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో,ఘటనాస్థలానికి చేరుకుని ఆధారాల సేకరణ చేపట్టారు.

**సమీప సీసీ కెమెరాల పరిశీలన**

వేగవంతంగా కొనసాగుతున్నట్లు సమాచారం.

పోలీసు లను వివరణ కోరగా ముజీబ్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు పూర్తిస్థాయిలో చికిత్సలు చేస్తున్నారని తెలియజేసారు.ముజీబ్ మద్యం మత్తులో ఉన్నాడని పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని తెలియజేశారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నరస య్య, ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యక్షులు నరసయ్య మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన గొప్ప రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరూ స్వేచ్ఛ సమానత్వంతో ఉండాలన్నారు. ప్రపంచంలో భారత రాజ్యాంగం నీటికి చెక్కుచెదరకుండా ఉండడానికి కారణం భారత రాజ్యాంగం పితామహుడు దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడు పైన బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నరసయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మనూరు గోవిందప్ప,మెలవాయి శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ రాజ్యాంగ దినోత్సవం



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ పట్టణం లోని ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో సాయి మనోహర్ ఆధ్వర్యం లో విజయవంతంగా నిర్వహించారు. అనంత రం ఎంపీడీవో మాట్లాడుతూ రాజ్యాం గం ప్రతి భారతీయుడు హక్కులను రక్షించే శక్తివంతమైన పునాది అని వారు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఏవో నబి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించండి



రొద్దం, మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలని తెదేపా నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కన్వీనర్ నరహరి రాష్ట్ర స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్లు పర్వీన్ భాను, రెడ్డివారి మంజునాథ్, కమిటీ మెంబర్లు టైలర్ అంజనేయులు, అశ్వత్ నారాయణ, పైగిరి సిద్దన్న పాల్గొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడత రైతులకు రూ.7వేలు మంజూరైన సందర్భంగా రైతుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి పథకాలు అందని రైతులు యొక్క పేర్లు తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు.

# భారత రాజ్యాంగ దినోత్సవం

**దేశ ప్రజల గుండెచప్పుడు భారత రాజ్యాంగం**

**- గ్రంథాలయ అధికారి జయరాం**



చెన్నేకొత్తపల్లి: మేజర్ న్యూస్ భారత రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరిం చుకుని చెన్నేకొత్తప ల్లిలోని స్థానిక గ్రంథాల యంలో ఘనంగా వేడు కలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమా నికి గ్రంథాలయ అధికారి కె. జయరాం అధ్యక్షత వహించారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, గ్రంథాలయ అధికారి జయరాం, హాస్టల్ వార్డెన్ శ్యామల, లక్ష్మీనారాయణ నివాళులు అర్పించారు. హాస్టల్ విద్యార్థులతో కలిసి గ్రంథాలయ అధికారి జయరాం రాజ్యాంగ పీఠికను చదివించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జయరాం మాట్లాడుతూ చట్టాలను సక్రమంగా అమలు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఉద్ఘాటించారు. అనంతరం, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ సోషియల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు రాజ్యాంగ పీఠికల నకళ్ళను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులైన నారాయణ స్వామి, నాని స్వామి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని శారదానగర్ కు చెందిన జుజారు మణి (40) గుండెపోటుతో మరణించగా విశ్వదీప సేవా సంఘం వారు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించి వారి సహకారంతో విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డివై కుళ్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ టెక్నీషియన్ జి.రాఘవేంద్ర నేత్రాలను సేకరించడం జరిగిందని విశ్వదీప సేవా సంఘం ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నేత్రదానానికి సహకరించిన భార్య లక్ష్మి కుమారులు కార్తీక్, దినకర్ సోదరులు జుజారు తాయప్ప, తాయేంద్ర, రఘు విశ్వదీప సేవా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జుజారు రఘు, నాగార్జున, ఆదినారాయణ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గోల్ షాట్ బాల్ జిల్లా జట్టు ఎంపిక



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో బుధవారం గోల్ షాట్ బాల్ ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు మనోహర్ రెడ్డి, ప్రసన్న కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా లోని వివిధ పాఠశాలల నుండి 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టుకు ఎంపిక చేశామని, ఎంపికైన వారు ఈ ఏడాది డిసెంబర్ నెలలో ప్రకాశం జిల్లాలో జరిగే 3వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హరీష్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.ఎస్. కిరణ్ హాజరై క్రీడా కారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సుగుణమ్మ, రామాంజినేయులు రెడ్డి, జగదీష్ నాయక్, షబ్బీన్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రత ఉండాలి
### వివో లకు, గ్రామ సమాఖ్య లీడర్లకు శిక్షణ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** ప్రతి గ్రామంలో పచ్చ దనం పెంచాలి, పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో వెంకటలక్ష్మి తెలిపారు. సోమందేపల్లి లోని మండల అభివృధి కార్యాలయంలో బుధవారం వివో లకు,గ్రామ సమైఖ్య లీడర్లకు శిక్షణ కార్యక్రమ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ గ్రామంలో శుభ్రత పాటించాలని,పర్యావరణ రక్షణ కోసం చెట్లు పెంచి,పచ్చదనం పెంపొందించ చాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించి, అందరూ పరిశుభ్రత పాటించేలా చేయాలని,మన ఇంటి చుట్టూ శుభ్రత తో పాటు సమాజంలో కూడా పరిశుభ్రత చేయాలన్నారు. అదే విధంగా అందరూ మొక్కలు నాటి,వాటి పరిరక్షణ చేసి పచ్చ దనం పెంచి అందరి ఆరోగ్యం కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రేమ్ కుమార్,గ్రామ సమైఖ్య సంఘం అధ్యక్షురాలు,వివో లు,లీడర్లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిల్లెడగుంట, భక్తరహళ్లి దేవస్థానాల హుండీల లెక్కింపు

- మొత్తం 6,27,394 రూపాయల ఆదాయం.
- దేవాదాయ శాఖ ఈఓ నరసింహారాజు




**మడక శిర, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని ప్రసిద్ధి చెందిన భక్తరపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, జిల్లడుగుంట ఆంజనేయ స్వామి దేవస్థానముల శాశ్వత హుండీల లెక్కింపును బుధవారం చేపట్టామని దేవాదాయ శాఖ ఈవో నరసింహారాజు తెలిపారు. హుండీల లెక్కింపులో భాగంగా జిల్లెడగుంట శ్రీ ఆంజనేయ స్వామి హుండీ 213844.00 మరియు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయము హుండీ మొత్తం 413550.00 మొత్తం హుండీ ఆదాయం 5 నెలలకు గాను 6,27394.00 ఆదాయం వచ్చిందని ఈ ఓ నరసింహ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ ఛైర్మన్ బి నరసే గౌడ్, ఉప కమీషనర్‌ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ రమేష్, బ్యాంకు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, భక్తదులు పాల్గొన్నారు.

## భాష్యం పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** భాష్యం పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ రామకృష్ణ , వైస్ చైర్మన్ హనుమంతరావు, జెడ్ ఈ ఓ రవి వర్మ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు భారత రాజ్యాంగంలోని విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. విద్యార్థులు రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించారు. ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమని, ప్రతి పౌరుడు దానిని గౌరవించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దీపిక, ఇంచార్జ్ జగదీష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చెరువులకు చేరుతున్న హంద్రీనీవా జలాలు

❖ బీడు భూములు సైతం సాగులోకి వస్తున్న వైనం
❖ హర్షం వ్యక్తం చేస్తున్న మండల రైతాంగం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా హంద్రీనీవా జలాలు ఎన్ పి కుంట మండలం లో ఇదివరకు మూడు చెరువులకు నింపడం జరిగిందని, గ్రామాల రైతుల ముఖాల్లో సంతోషం, సాగు పై నమ్మకం కలిగిందని మండల రైతులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. వరుస కరువులతో కొన్ని సంవత్సరాలుగా సతమతమవుతున్న రైతాంగానికి గతం ఎన్నడూ చూడని విధంగా శ్రీశైలం బ్యాక్ వాటర్ ని గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారా అనుకూలంగా ఉండే చెరువులను నింపుకుంటూ తలుపుల మీదుగా ఇదివరకే ఎన్ పి కుంట లోని మూడు చెరువులు నింపడం జరిగింది. రైతన్న మీకోసం కార్యక్రమం లో భాగంగా బుధవారం మండల వ్యవసాయ అధికారి వి లోకేశ్వర్ రెడ్డి నారప్ప చెరువుకు, గౌకనపల్లి చెరువులు సందర్శించగా.. రైతుల బి.విజయ్ కుమార్, జి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆయా చెరువులకు కాలువల ద్వారా నీటిని నింపడం వల్ల కరువు జిల్లా గా ఉన్న రాయలసీమ లోని సత్యసాయి జిల్లాలోని ఎన్పీకుంట మండలం సైతం బీడు భూములుగా ఉండే భూములు సాగు భూములుగా మారుతున్న యని హర్షం వ్యక్తం చేశారు. రైతులలో ఈ రబీ సాగు అధిక విస్తీర్ణంలో పలు రకాల పంటలు సాగు చేయడానికి మొగ్గు చూపుతున్నారు. నగరాలకు వలస వెళ్లిన రైతుల సహితం ఇప్పుడు స్వగ్రామాలకు వచ్చి పంటలు సాగు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అలాగే రైతన్న మీకోసం కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఆయా గ్రామాలు సందర్శించినప్పుడు ముఖ్యమంత్రి ఆదేశించిన పంచ సూత్రాలు పాటించి వ్యవసాయం లో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ యాంత్రికరణ ని ఉపయోగించి సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు వెళ్లి రెట్టింపు ఆదాయాన్ని రైతులు పొందాలని ముఖ్యమంత్రి ఉద్దేశాన్ని వివరించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ లో భాగంగా ప్రతి రైతుకు రెండవ విడతలో రూ.7000 జమ చేశామని రైతన్న మీకోసం ఇంటింటి కార్యక్రమంలో అందరి రైతులకు తెలియజేశామని వారు వివరించారు. అలాగే గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో రైతులకు సరిపడా యూరియా, కాంప్లెక్స్ ఎరువులను ఎప్పటికప్పుడు కొరత లేకుండా అందించడం జరుగుతుందని వారు తెలిపారు. రైతన్న మీ కోసం ఏడు రోజులపాటు జరిగే ఈ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని, ఆయా గ్రామాల సచివాలయ సిబ్బందికి సూచించారు. ప్రతిఫలంగా రైతు సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి వారు తోడ్పడేలా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారు ఆయా గ్రామాల్లో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సచివాలయ సిబ్బందితో పాటు కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.


## నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను
# సద్వినియోగ పరుచుకోవాలి

**రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పల్ ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో నియోజకవర్గంలో బుధవారం రాష్ట్ర వైద్యవిద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు మెగా జాబ్ మేళ నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళా కి 10 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారుమాట్లాడుతూ యువతీ యువకులు వారి తల్లిదండ్రుల పై ఆధార పడకుండా జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు పొంది వారి కాళ్లపై వారు నిలబడాలని తెలియజేశారు. త్వరలో సంస్కృతి ఫౌండేషన్ ద్వారా దాదాపు 150 బహుళ జాతీయ కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించి యువతకు ఉపాధి కల్పించడంలో ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ జాబ్ మేళా కు సుమారు 193 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 81 మంది వివిధ కంపనీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరిక్రిష్ణ , కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు, స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సిబ్బంది, సీడాప్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్త
# ఉరి వేసుకుని ఆత్మహత్య





ఫైల్ ఫోటో

**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 26:** మండల పరిధిలోని వలస గ్రామపంచాయతీ కేంద్రం నందు మూడవ సెంటర్ అంగన్వాడి కార్యకర్త పి.ఆర్ పూజ (23) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకోంది. ఈ ఘటన గుడిబండ ఏరియా ప్రాజెక్ట్ పరిధిలో జరిగింది. ఘటన స్థలానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ తోటి అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి మృతురాలి తండ్రి కి దహన సంస్కారాల కొరకు ఐసిడిఎస్ ప్రాజెక్టు తరఫున 15000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ సనక్క తెలిపారు. ఆత్మహత్య ఘటనపై స్థానిక ఎస్సై విశాఖ భాషాను వివరణ కోరగా వాళ్ళ అమ్మ వాళ్ళ ఇంట్లోనే ఆత్మహత్య చేసుకుంది అని తెలిపారు. ఈ ఘటనపై ఆత్మహత్యనా లేక అనుమానాస్పద మృతినా అనేది వివరణ కోసం వేచి చూడాల్సి ఉంది. ఐసిడిఎస్ వారి ఇచ్చిన ఆర్థిక సహాయం లో కూడా ఆత్మహత్య చేసుకున్నది అని రాసి పెన్నుతో కొట్టివేత చేసి మరణించింది అని రాసి పెట్టడం గమనార్హం.

## బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మరణం తీరని లోటు..

**జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్**



**పుట్టపర్తి, మేజర్ న్యూస్:-** బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సునీల్ వైట్ల అకాల మరణం పై బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో సునీల్ వైట్ల మృతదేహానికి ధర్మవరం బిజెపి కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు, జిఎం శేఖర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సునీల్ వైట్ల మరణం నమ్మలేకపోతున్నామని, పార్టీ బలోపేతానికి శక్తివంతమైన లేకుండా కృషి చేసిన వ్యక్తి మరణం జీర్ణించుకోలేక పోతున్నామన్నారు.వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఫోన్ లో వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ బీజేపీ పార్టీ వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, త్వరలో వారి ఇంటికి వచ్చి పరామర్శిస్తానని తెలియజేశారు. బిజెపి జెండాను సునీల్ వైట్ల పార్థివదేహం పై ఉంచి నివాళులర్పించారు.

## జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిని కలిసిన నాయకులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధిష్టానం పిలుపుమేరకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరిని జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస్ విభాగ కార్యదర్శి ఎర్రిస్వామి చిప్పల,పెనుకొండ నియోజకవర్గ నాయకులు రంగేపల్లి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. బూత్ స్థాయి లో సభ్యత్వం నమోదు జనసేన పార్టీ బలోపేతం, యువతలో జనసేన పార్టీ సిద్ధాంతాల విస్తరణ,జనసేన పార్టీ సిద్ధాంతాల గురించి సోషల్ మీడియా ద్వారా ప్రచారం,కార్యకర్తలకు త్వరలో నూతన బాధ్యతలు, పవన్ కళ్యాణ్ గారి విజన్ ను ప్రతి గ్రామానికి ప్రతి ఇంటింటికి తీసుకెళ్లడం తదితర అంశాలు గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు.

# పాఠశాలల్లో ఆర్. ఓ ప్లాంట్లు పనిచేసేలా చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సంక్షేమ శాఖలపై, జిల్లా విద్యా శాఖలపై సమీక్షిస్తూ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్. ఓ ప్లాంట్లు అన్నీ పనిచేసేలా సత్వరమే చర్యలు తీసుకోవాలనీ విద్యా శాఖ అధికారులను,సంక్షేమ శాఖలు లక్ష్యాల మేరకు అందిపుచ్చుకునేలా ప్రణాళికా బద్ధంగా పని చేసి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంక్షేమ, విద్యా శాఖలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యా శాఖ, సమగ్ర శిక్ష అధికారులు బడి ఈడు పిల్లలు అందరూ బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు ఎక్కడైనా మరమ్మత్తులకు గురి అయి ఉన్న వాటిని టికెట్ రైజ్ చేసి సంబంధిత ఏజెన్సీ రిపేరు చేసేలా, పీఎంశ్రీ సంబంధిత పెండింగ్ పనులు నాణ్యతగా చేపట్టి పూర్తి చేసి నిధులను సద్వినియోగం చేయాలని సూచించారు. గిరిజన సంక్షేమ, గురుకుల పాఠశాలల్లో పాల్ ట్యాబ్ ల వినియోగం తక్కువ ఉందని దృష్టి సారించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలపై సమీక్షిస్తూ స్టాచుటరీ సమావేశాలు, కార్యక్రమాల నిర్వహణ క్రమం తప్పకుండా చేయాలని, వసతి గృహాల్లోని విద్యార్థులకు వసతి, విద్య, వారి విద్యా ప్రమాణాల మెరుగుదలకు పర్యవేక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, రక్షిత మంచి నీరు ఉండాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల శాఖ ద్వారా దివ్యాంగులకు కృత్రిమ అవయవ పరికరాలు అందించడం, యుడిఐడి కార్డు లేని అర్హులైన వారికి అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సైనిక సంక్షేమ శాఖకు సంబంధించి మాజీ సైనికుల పట్టాలకు సంబంధించి 163 ప్రతిపాదనలు నెలాఖరు నాటికి రెవెన్యూ శాఖ సిద్ధం చేయాలని, డిసెంబర్ 15 నాటికి అన్ని అనుమతులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రసాద్ బాబు, ఏపీసీ సమగ్ర శిక్ష శైలజ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, జిల్లా బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారిణి కుష్బూ కొఠారి, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికార అధికారిణి నాగమణి, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల శాఖ అధికారి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి, బిసి, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# రైతన్న మీకోసం వారోత్సవాలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలంలో జి కొట్టాల గ్రామంలో గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొని రైతులతో ముఖాముఖిగా ప్రభుత్వం అందజేయు పథకాలైన అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ యొక్క లబ్ధి గురించి వివరించడం జరిగింది. 2025 మరియు 2026 సంవత్సరాలలో రైతులకు వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల తరపున రైతును ప్రగతి వైపు నడపడానికి ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వం వారు కాటన్ పంటకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేయుచున్నదని క్వింటా రూ.8110లు చొప్పున మార్కెట్ యార్డ్ గుత్తి నందు చేపడుతున్నదని తెలపడం అయినది. రైతులకు నాణ్యమైన విత్తనాలు, డ్రిప్ పరికరాలు, వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగం, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించే విధంగా రైతులకు సలహాలు సూచనలు ఇచ్చే పొలం పిలుస్తోంది కార్యక్రమం, అన్నదాత సుఖీభవ కార్యక్రమం, ఉద్యాన పంటల రైతులకు సబ్సిడీ స్కీములు, పాడి రైతులకు సబ్సిడీ స్కీములు మొదలగు వాటి గురించి ఈ కార్యక్రమంలో ప్రతి రైతు ఇంటి కుటుంబానికి వెళ్లి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి లీనా వసుంధర, డిప్యూటీ ఎంపీడీవో శ్రీ నాగభూషణం, పిడిఓ నవీన్, ఎంపీ ఈవో కుమారి అనిత, విఏఏ జీ అఖిల్ బ్రహ్మ, వి హెచ్ ఏ భార్గవ్, ఎంపీ ఈవో నాగరాజు, టిడిపి రూరల్ కన్వీనర్ రామన్న చౌదరి, రైతులు నాయుడు, శ్రీనివాస్, కాకర్ల ప్రకాష్, సంజీవరాయుడు, సూర్యనారాయణ, గోవిందరాజులు, స్టాలిన్ మొదలగువారు పాల్గొన్నారు.

# వైద్యం పొందాలంటే కష్టాల కడలి దాటాల్సిందే..!

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికరులు**
**వీల్ చైర్లు మాయం పై నోరు మెదపని అధికారులు**
**దాతలు సహకరిస్తున్న దోచుకుంటున్నా అధికారులు**
**ఉమ్మడి జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి**



**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యవసర వైద్యం కోసం వచ్చే రోగుల పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతుంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి బుధవారం ఉదయం ఓ చిన్నారి అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చాడు. అత్యవసర వైద్యం కోసం వచ్చిన అతను వైద్యుల సూచన మేరకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సిటీ స్కాన్ ఎంఆర్ఐ తో పాటుగా ఎక్సరే కు వెళ్లేందుకు వారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అసలే రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఉన్న జిల్లా అని చెప్పుకునేందుకు సిగ్గుచేటుగా మారిన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొంది. ఏసీ గదుల్లో నిద్రిస్తున్న అధికార యంత్రాంగా దౌర్భాగ్యమైన పరిస్థితికి ఇది నిదర్శనం. కష్టాల కడిలి దాటనిదే వైద్యం అందించని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలోని ఆయా విభాగాలకు తరలించేందుకు వారి కుటుంబ సభ్యులు నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక్కడి అధికార యంత్రాంగం మాత్రం తామేమి చూడనట్లు అత్యంత దౌర్భాగ్యంగా నటిస్తున్నారని ఇక్కడి రోగులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న వారు ఏ మాత్రం పట్టించుకోలేని దౌర్భాగ్యం నెలకొంది. ఇటు జిల్లా అటు రాష్ట్ర అధికార యంత్రాంగం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి పెట్టి ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉండడంపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా సంవిధాన్ దివస్ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినం సందర్భంగా భారత రాజ్యాంగ ప్రవేశిక ఆమోద దినాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం హమారా సంవిధాన్ హమారా స్వాభిమాన్ థీమ్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించాలన్న సూచనల మేరకు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది నాయకులు కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశిక మేరకు ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం ఎంతో గొప్ప ఆదర్శవంతమైన రాజ్యాంగమని, భారత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరకాలం మన ప్రజలందరి మదిలో ఉన్నారన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 26 న "సంవిధాన్ దివస్" దేశవ్యాప్తంగా జరుపుకుంటారని, ఈ రోజున 1949లో భారత రాజ్యాంగం అంగీకరించబడిన రోజును గుర్తు చేస్తుందని, 1950 జనవరి 26 న పూర్తిగా అమలులోకి వచ్చిందని, నాటి నుండి భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశంగా అధికారికంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత బాబు, తహసిల్దార్ అనిల్ కుమార్, డీటీలు గురుబ్రహ్మ, మధుసూదన్ రావు, ఆర్ ఐ నగేష్ బాబు, టిడిపి జిల్లా కన్వీనర్ మల్లికార్జున ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం 76వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మల్లికార్జున మాట్లాడుతూ ప్రతిజ్ఞ స్ఫూర్తి రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ కల్పించి విలువలను ఆదరిస్తూ దేశ సమగ్రతను ఐక్యతను కాపాడాలని ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ , పరిటాల రవీంద్ర ఆశయాలను కొనసాగిద్దాం

**- మండల తెదేపా నాయకులు**
**-ఘనంగా ఎన్టీఆర్ పరిటాల రవీంద్ర విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ**



రాప్తాడు మేజర్ న్యూస్ :దివంగత నేతలు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ , మాజీ మంత్రి పరిటాల రవీంద్ర ఆశయాలను ప్రతి టిడిపి నాయకుడు కార్యకర్త కొనసాగించాలని మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళి , మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎన్టీఆర్ ,పరిటాల రవీంద్ర విగ్రహాల ఏర్పాటుకు ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా ఎన్టీఆర్ , పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర అమర్ రహే హై అంటూ నినాదాలు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ పరిటాల రవి విగ్రహాల ఏర్పాటుకు మండల తెదేపా కుటుంబ సభ్యులు నాయకులంతా ముందుకు రావడం సంతోష్ దగ్గర విషయమని విగ్రహాల ఏర్పాటుకు ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని 2017 లోనే గ్రహాల ఏర్పాటుకు సన్నాహాలు చేశామని కొన్ని అనివార్యకార్యాల వల్ల ఆలస్యం జరిగిందని కానీ ఇప్పుడు ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో విగ్రహాల ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు ప్రతి ఒక్కరూ మహా నేతలను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ప్రజలకు మంచి చేయాలని సూచించారు దివంగత నేత ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించి ఆరు నెలల్లోనే ముఖ్యమంత్రి పీఠం ఎక్కారని బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఎన్టీ రామారావు తీసుకువచ్చారన్నారు ఆయన అడుగుజాడల్లోనే పరిటాల రవీంద్ర పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు అలాంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అన్నారు .

# ధర్మవరంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**- ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం -నేతలు**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనయ తుల్లా సోమవారం ఘనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, “కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే నిలబెడుతుందిదానికి చరిత్ర సాక్ష్యం” అని పేర్కొన్నారు. ప్రజా సేవ కోసం ప్రతి కార్యకర్త ఐక్యంగా పని చేయాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టం చేశారు. ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుముల నరేష్ మాట్లాడుతూ, ధర్మవరం, బతలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో గ్రామ స్థాయిలో పార్టీ బలపాటుకు విస్తృత ప్రచారం ప్రారంభమైందని తెలిపారు. “ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురే వరకు పోరాటం ఆగదు” అని నరేష్ అన్నారు.ప్రజలకు చేసిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆయన మండిపడ్డారు. ధర్మవరం టెక్స్టైల్ కార్మికుల సమస్యలు, నిరుద్యోగ భృతి, పట్టణ నీటి సమస్య, పేదలకు ఇళ్ల హామీలు, రహదారులు%–వైద్యం–%డ్రైనేజ్ వంటి ప్రాథమిక సౌకర్యాల లోపంపై ప్రభుత్వం జవాబు చెప్పాలని నరేష్ డిమాండ్ చేశారు. “అభివృద్ధి మాటల్లో కాదుకార్యాచరణలో ఉండాలి” అని హెచ్చరించారు.ఇకపై ప్రజా సమస్యలపై డోర్టు%–%డోర్ ప్రచారం, యువజన కాంగ్రెస్ బలోపేతం, మహిళా సంఘాలతో సమాలోచనలు, ప్రజా సభల నిర్వహణ, ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. “ప్రజల కోసం, ప్రజలతో కలిసి పోరాడేది ఒక్క కాంగ్రెస్ పార్టీనే” అని నరేష్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేసాగాళ్ల వెంకటేశ్, జంగమాన్న, ఎస్సి జనసంగం రాష్ట్ర ఇంచార్జి రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలీమ్, చైతన్య, వినోద్, ఎస్సి జనసంగం రాష్ట్ర వర్కింగ్ పేసిడెంట్ కుల్లాయప్ప, బహుజన ప్రజా రాజ్యం వ్యవస్థపాక అధ్యక్షులు సాకే ఆదినారాయణ పాల్గొన్నారు.

## కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ అండ

**- దివంగత కార్యకర్త కుటుంబానికి**
**రూ. 5 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత**

తాడిమరి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం పట్ల పార్టీకి ఉన్న నిబద్ధతను చాటుతూ, దివంగత పార్టీ కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా (యాక్సిడెంట్ ఇన్సూరెన్స్) చెక్కును అందజేశారు. మరిమేకలపల్లి గ్రామానికి చెందిన, పార్టీకి ఎంతో సేవ చేసిన సి. పెద్దన్న అకాల మరణం టిడిపి కుటుంబానికి తీరని లోటు. కష్టకాలంలో పార్టీ వెన్నంటే నడిచిన పెద్దన్న సేవలు చిరస్మరణీయమని పార్టీ నాయకులు కొనియాడారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం ద్వారా దివంగత పెద్దన్న భార్య నల్లమ్మకు రూ. 5 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. .ఈ రూ. 5 లక్షల చెక్కును తాడిమర్రి మండల తెదేపా కన్వీనర్ కుచి రాము, నాయకులు జనార్దన్ , సురేంద్ర లతో పాటు ఇతర కార్యకర్తలు నల్లమ్మకు అందజేశారు. పార్టీ కష్టకాలంలో కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందనడానికి ఈ చెల్లింపు ఒక నిదర్శనమని వారు తెలిపారు. ఈ సందర్భంగా, పార్టీ సభ్యత్వంతో రూ. 5 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం పార్టీ కార్యకర్తలకు లభిస్తుందని నాయకులు గుర్తు చేశారు.



## కంటి శిబిరం కరపత్రాలు విడుదల...

**యువర్ ఫౌండేషన్ కమిటీ**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 7వ తేదీన నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం యొక్క కరపత్రాలను స్వాతి క్లినిక్ లో యువర్ ఫౌండేషన్ సంస్థ కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు షీలా నాగేంద్ర సహకార దర్శి రమేష్ బాబు, పి ఆర్ ఓ రాధాకృష్ణ మాట్లాడుతూ పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని వారు తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు పామిశెట్టి నాగభూషణం, కీర్తిశేషులు పామిశెట్టి నారాయణ స్వామిల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రామిశెట్టి లక్ష్మీకాంతమ్మ, పామిశెట్టి నందకుమార్, ముదిరెడ్డిపల్లి వారు వ్యవహరిస్తున్నారని తెలిపారు. కావున పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై కే శ్రీనివాసులు, డాక్టర్ బి వి సుబ్బారావు, వి ఆర్ సి గుప్తా, కోటేశ్వరరావు, ఖలీల్, కౌన్సిలర్ కేత లోకేష్, ఓవి ప్రసాద్, సికిందర్ పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి కీలక నేతలు జనసేన పార్టీలోకి చేరిక



**రామగిరి మేజర్ న్యూస్:** బుధవారం రామగిరి మండలంలోని వైసీపీ నుంచి కీలక నేతలు జనసేన పార్టీలోకి బుధవారం ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు టీసి వరుణ్ రాప్తాడు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ సాకే పవన్ కుమార్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా వారిని జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైయస్సార్సీ నుంచి రామగిరి మండలం వైస్ ఎంపీపీ మాదాపురం ఎంపీటీసీ సాకే సంపత్ కుమార్ మరియు ఐటీవింగ్ శ్యామ్ సుందర్ జనసేన పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగిరి మండల అధ్యక్షుడు డిపి నారాయణ , పి నారాయణ, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు...

**-షిరిడి సాయి విద్యానికేతన్ అధినేత ముత్యాలప్ప**



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యానికి హక్కు లేకుండా శిరిడి సాయి విద్యానికేతన్ అధినేత ముత్యాలప్ప పేర్కొన్నారు. బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్లకార్డులు పట్టుకొని రామగిరి గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అధినేత ముత్యాలప్ప మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను గురించి, రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులు ఆదేశిక సూత్రాల గురించి పిల్లలకు వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరి ఇంటిలో భారత రాజ్యాంగం పుస్తకం తప్పకుండా ఉండాలని రాజ్యాంగం గురించి ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో అంబేద్కర్ నిలిచిపోయారు

**- ఉషోదయ పాఠశాల కరస్పాండెంట్ చాంద్ బాషా**



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని ఉషోదయ పాఠశాల కరస్పాండెంట్ చాంద్ బాషా పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చాంద్ భాషా మాట్లాడుతూ దేశాన్ని ఒక తాటిపై నడిపిన ఘనత మన రాజ్యాంగానికి దక్కుతుందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశాన్ని ఒక తాటిపై నడిపే రాజ్యాంగం మనది అన్నారు. రాజ్యాంగం అనేది కేవలం ఒక గ్రంథం కాదు. 125 కోట్ల భారతీయుల ఆత్మ అని భారతీయ జీవన గమనాన్ని ప్రతిబింబించే విలువైన సాధనం మరియు మార్గమన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబర్ 26న జ్ఞాపకంగా చేసుకుంటూ ప్రతి సంవత్సరం సం విధాన దివస్ పేరిట రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1949 నవంబర్ 26న భారతదేశ రాజ్యాంగాన్ని ఆమోదించడం ద్వారా ప్రజలందరికీ సమాన హక్కులు దక్కాయి అన్నారు. అమూల్యమైన రాజ్యాంగాన్ని కల్పించిన హక్కులను ఆస్వాదించే ప్రతి పౌరుడు బాధ్యతలను కూడా గుర్తెరిగి వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్. శంషాబాద్ బేగం హెడ్ మాస్టర్ పి. నాగ భూషణం, అకాడమిక్ ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ ం



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇన్స్పెక్టర్ చంద్రమని మాట్లాడుతూ అందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని నవంబర్ 26వ తేదీని ఆమోదించడం జరిగిందన్నారు. రాజ్యాంగం భారత దేశ ప్రజలకు అవసరమైన హక్కులు, విధులు మరియు ఆదేశిక సూత్రాలను రూపొంచిందని మరియు పౌరుల యొక్క హక్కులకు భంగం కలిగితే వాటికి ఉపశమన మార్గాలను కల్పించినటువంటి భారత రాజ్యాంగాన్ని భారత ప్రభుత్వం ఆమోదించిన రోజును ప్రతి భారతీయులు భారత రాజ్యాంగం పట్ల అందులో ఉన్నటువంటి హక్కులు , విధులు పట్ల స్పృహ కలిగి ఉండాలని అంతే కాకుండా ప్రజలకు వర్తించే విధులను కూడా అందరూ పాటిస్తూ రాజ్యాంగం మౌళిక స్వరూపాన్ని కాపాడుతూ నడుచుకోవాలని కోరుతూ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అందరికీ మిఠాయి లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై చాంద్ బాషా మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ విలువలు, సిద్ధాంతాలను...
# ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ ఆశయ సాధనకు మనందరం కట్టుబడి ఉండాలని, రాజ్యాంగ విలువలు, సిద్ధాంతాలను గౌరవించాలని జై భీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు తమ్మన్న, సంఘం అధ్యక్షులు లేపాక్షి తెలిపారు. బుధవారం జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జోగప్ప బావి వీధి నాలుగో వార్డ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గౌరవ అధ్యక్షులు తమ్మన్న, అధ్యక్షులు లేపాక్షి మాట్లాడుతూ మనమంతా గర్వించదగిన రాజ్యాంగాన్ని రూపొందించడానికి అవిశ్రాంతంగా డాక్టర్ అంబేద్కర్ కృషి చేసినట్లు కొనియాడారు. ఆయనతో పాటు ఎందరో మేధావులు రాజ్యాంగం రూపకల్పనకు తోడ్పాటు అందించినట్లు గుర్తు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషిని గుర్తు చేసుకోకుంటే మన రాజ్యాంగం ప్రస్తావనే ఉండదన్నారు. భారతరత్న అంబేద్కర్ మన దేశానికి రాజ్యాంగం రూపంలో ఒక గొప్ప బహుమతిని అందజేశా రని కొనియాడారు. దీంతో అన్ని వర్గాల ప్రజలు ఎలాంటి తారతమ్యం లేకుండా సమన్యాయం పొందుతూ, స్వేచ్ఛ, సమానత్వం అనే హక్కులను కలిగి ఉన్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షులు సోమశేఖర్, సభ్యులు మోహన్ విజయ్, అజిత్, సురేష్, హనుమేష్, బీరువాల రాము, శివ, లక్ష్మీనారాయణ, గోవిందు, మల్లికార్జున, జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ సోనియా సీన తదితరులు పాల్గొన్నారు.

### బోయ ఆనంద్ మృతికి
# కారకులను శిక్షించాలి

**ఆనంద్ మృతిని ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు**

**ముమ్మాటికి ఇది పరువు హత్యనే జిల్లా అధ్యక్షులు మాధవయ్య**





**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండలం తీటకల్లు గ్రామానికి చెందిన బోయ ఆనంద్ మృతికి కారకులైన వారిని శిక్షించాలని, బోయ అక్కుల్ సమితి జిల్లా మాధవయ్య డిమాండ్ చేశారు. బోయ ఆనంద్ స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో వాల్మీకి జిల్లా అధ్యక్షులు మాధవయ్య, ప్రధాన కార్యదర్శి కేశవ్, లీగల్ సెల్ రాఘవేంద్ర, బీటీ రామాంజనేయులు, అచ్చు వాలి తిప్పేస్వామి, శ్రీరాములు, టి రామాంజి మృతిని తల్లిదండ్రులతో నిజా నిజాలను, తెలుసుకొని, కళ్యాణదుర్గం పట్టణ సిఐ హరినాథ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోయ అక్కుల్ సమితి జిల్లా అధ్యక్షులు మాధవయ్య మాట్లాడుతూ తీటకల్లు గ్రామానికి చెందిన ఆనంద్ మృతిని ఆత్మహత్యగా సృష్టిస్తున్నారని, ఇది ముమ్మాటికి పరువు హత్యనే అని జిల్లా అధ్యక్షులు అన్నారు. ఆనంద్ మృతికి కారకులైన వారిని పోలీసులు శిక్షించాలని, మృతుడు ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరిస్తే, జిల్లాలో ఉన్న వాల్మీకుల సభ్యులతో కలిసి, న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఎనకల్లు గ్రామానికి చెందిన కమ్మ అభినయ నన్ను రెండో పెళ్లి చేసుకోవాలని, వేధించిందన్నారు. ఈ నెల 19వ తేదీన వీడియో కాల్ చేసి బోయ ఆనంద్ ను బెంగళూరు నుండి కళ్యాణదుర్గముకి పిలిపించి, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందును పరువు హత్య చేశారన్నారు. ఈ విషయం విచారణ జరిపించి, బోయ ఆనంద్ హత్యకు కారకులైన వారిని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు మాధవయ్య పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

### ఏపీ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్
### అసోసియేషన్ తాలూకా సంఘం ఎంపిక



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఏపీ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆఫీసర్స్ అసోసియేషన్ తాలూకా సంఘం కృషి చేస్తోందని కొత్తగా ఎంపికైన తాలూకా సంఘం అధ్యక్షులు ఎం. భాస్కర్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ గట్టు జగన్నాథ్, ఉపాధ్యక్షులు దేవరకొండ ప్రసాద్, ఎం పర్వతప్ప, కార్యదర్శి పి గురు ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో ఏపీ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తాలూకా సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా ప్రవీణ్ కుమార్, మహేశ్వర్ రెడ్డి వ్యవహరించారు. వారి ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులుగా విడపనకల్లు మండల పరిషత్ ఏవో ఎం. భాస్కర్ బాబు, అసోసియేట్ అధ్యక్షులుగా హాస్టల్ వార్డెన్ గట్టు జగన్నాథ్, ఉపాధ్యక్షులుగా దేవరకొండ ప్రసాద్, గట్టు అశ్వత్థ నారాయణ, ఎం. పర్వతప్ప, కార్యదర్శిగా ఆరోగ్య విస్తరణ అధికారి పి. గురు ప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా ఎం. ప్రసాద్ రావు, జి. విజయ్ కుమార్, పి. అబ్దుల్ మునాఫ్, మహిళ సంయుక్త కార్యదర్శిగా సి. అరుణమ్మ, ట్రెజరర్ గా ఐసిడిఎస్ ధన శేఖర్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు జమీల బేగం, జిల్లా కార్యవర్గ సభ్యులు రవికుమార్, వెంకటేష్ బాబు, తాలూకా పరిధిలోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా
### నివాళులు అర్పించిన సుబ్బరాయుడు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ప్రముఖ దినపత్రిక జర్నలిస్ట్ సుబ్బరాయుడు బుధవారం ఉదయం నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన గొప్ప రాజ్యాంగం ద్వారా నేడు అన్ని వర్గాల వారికి సముచిత స్థానం లభిస్తోందని ఆయన తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని ఆయన అందించిన రాజ్యాంగం కారణంగానే నేడు ప్రతి ఒక్కరికి సముచిత న్యాయం కలుగుతోందని తెలిపారు. రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా బలపడేందుకు ఆయన రచించిన రాజ్యాంగమే దోహదం చేస్తోందని తెలిపారు.

### వైసీపీ కార్యాలయంలో
### ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవంను బుధవారం జిల్లా కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగావైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి , పార్టీ శ్రేణులతో కలిసి భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### చలి పెరిగిన వేళ - ఆరోగ్య రక్షణకు
# జాగ్రత్తలు పాటించండి



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** చలి ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చల్లని వాతావరణం కారణంగా చలిలో వైరస్‌లు ఎక్కువకాలం గాల్లో ఉంటాయనీ అందువల్ల వైరస్‌లు వేగంగా వ్యాప్తి చెందడం వల్ల ఫ్లూ , న్యూమోనియా వంటి ప్రాణాంతక సీజనల్ వ్యాధులు అధికమౌతాయనీ, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలనీ మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలియజేశారు. రాయదుర్గం మండల పరిధిలోని నాగి రెడ్డి గ్రామంలో చలి కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల మరియు దోమ కాటు వల్ల వచ్చే వ్యాధుల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలో చల్లని గాలి శ్వాసనాళాలను బలహీనపరుస్తుందనీ, జలుబు, ఫ్లూ వెంటనే న్యూమోనియాగా మారిపోవచ్చుననీ, చలి కారణంగా వృద్ధులు లో రక్తనాళాలు కుంచించుకొని పోవడము వల్ల గుండెకు పని భారం పెరుగుతుందని, దానివల్ల గుండె జబ్బుల ప్రమాదం ఎక్కువగా ఉంటుందని , ఆర్థరైటిస్ సమస్యలు పెరుగుతా యన్నారు. అందుల్ల చలి కాలంలో బయటకు వెళ్లేప్పుడు స్వెట్టర్, టోపీ, గ్లోవ్స్, సాక్స్ తప్పనిసరిగా వాడాలన్నారు.దగ్గు, తుమ్ము వచ్చినప్పుడు ముక్కు-నోరు కప్పుకోవాలి. చేతులు సబ్బుతో తరచూ కడుక్కోవాలి. రద్దీ ప్రదేశాల్లో మాస్క్ వాడితే ఫ్లూ వ్యాపించకుండా ఉంటుందనీ, అల్లం టీ, పప్పు సూప్, పాలు, గుడ్లు, ఆకుకూరలు, బీట్‌రూట్, క్యారెట్ వంటి ఆహారం ఉపయోగకరం. నారింజ, దానిమ్మ, ఉసిరి వంటి విటమిన్ సి పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయన్నారు. వేడి నీటిని తరచూ తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం లు కొల్లమ్మ, లక్ష్మీ దేవి, ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక, ఆశా లక్ష్మీ పాల్గొన్నారు.

### ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం...
### ప్రతి పౌరుడు రాజ్యాంగ స్ఫూర్తిని నిలపాలి



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండల కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తదితరుల భాగస్వామ్యం ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభమైన భారత రాజ్యాంగం స్వీకరించి నేటికి 76 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి పౌరుడు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు, విధులపై అవగాహన పెంచుకోవాలని ఎంపీడీవో విజయ్ కుమార్, తహసిల్దార్ మునువేలు పిలుపునిచ్చారు. నవంబర్ 26, 1949న భారత రాజ్యాంగాన్ని ఆమోదించడం ద్వారా, మనదేశం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిందన్నారు. భారత రాజ్యాంగం కేవలం చట్టాల పుస్తకం కాదు, ఇది మన దేశ పురోగతికి, సామాజిక న్యాయానికి ఒక పవిత్ర గ్రంథం, అని ఉద్ఘాటించారు. ప్రతిజ్ఞా స్ఫూర్తి: రాజ్యాంగం కల్పించిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలను ఆచరిస్తూ, దేశ సమగ్రతను, ఐక్యతను కాపాడాలని ఆయన సభికులకు ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేసి, డా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నగరంలోని జిల్లా పరిషత్ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిల్లా దళిత సంఘాల నాయకులు ఎన్ .ఎల్లన్న, బంగి ఓబులపతి, ఎం నగేష్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే .. నేడు ఎస్సీ, ఎస్టీలు రిజర్వేషన్ల ద్వారా అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించి, అనుసరించాలని వారు తెలిపారు.

## రైతుల సంక్షేమమే కూటమి సర్కార్ లక్ష్యం

### గుమ్మగట్ట మండల కన్వీనర్ కాలువ సనన్న



గుమ్మగట్ట మేజర్ న్యూస్ : రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు బుధవారం గుమ్మగట్ట మండలం కేంద్రంలో గుమ్మగట్ట గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుమ్మగట్ట మండల కన్వీనర్ కాలువ సన్నన్న పాల్గొని ఇంటి ఇంటికి వెళ్లి ల్లాబ్దిదారు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుమ్మగట్ట మండల కాలువ సన్నన్న మాట్లాడుతూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులు పెట్టుబడి తగ్గించుకొని దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకొని దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించుకొని మరియు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. మాట చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ కూడా రెండవ విడతా కూడా రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గిరిమల్లప్ప, సర్పంచ్ నాగరాజు, సదాశివ, పైదొడ్డి రాజు, సత్తి, బిటిపి చిన్నికృష్ణ తదితర గ్రామ రైతులు నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం

### అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు

### బేటి బచావో బేటి పడావ్



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు పరిధిలోని కుందుర్పి సెట్టూరు కంబదూరు అంగన్వాడి కార్యకర్తలకు స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ భేటీ బచావో బేటి బడవో గురించి తెలియజేస్తూ సిడిపిఓ పద్మావతి అంగన్వాడీ కార్యకర్తలకు తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాలకు ప్రీ స్కూల్ కిట్ ఇవ్వండి అలాగే చైల్డ్ రైట్స్, చైల్డ్ మ్యారేజ్ గురించి స్టాఫ్ మీటింగులో అంగన్వాడీ కార్యకర్తలకు తెలియజేశారు. అంగన్వాడి కేంద్రంలో ప్రీస్కూల్ సక్రమంగా జరపాలని మెనూ ప్రకారం వంట ఉండాలని పిల్లలకు బరువులు ఎత్తులు కచ్చితంగా చూడాలని తెలియపరిచారు. ప్రతి నెల నాలుగో శనివారం ఇసిసిఇ డే జరపాలని అంగన్వాడీ కేంద్రంలో తయారుచేసిన మెటీరియల్ పిల్లల తల్లిదండ్రులకు చూపించి పిల్లల్లో ఉన్న మేధాశక్తిని తల్లిదండ్రులకు తెలియపరచాలని తెలిపారు. అసెస్మెంట్ కార్డ్స్ ప్రోగ్రెస్ కార్డు పిల్లలకి ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మజ, సుశీల, భారతి, ఓబులమ్మ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పని గంటల పెంపు ఉపసంహరించుకోవాలి

### ఏఐటియుసి డిమాండ్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం తహసిల్దార్ కార్యాలయం ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో పని గంటలు తగ్గించాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు ఆనందరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు పని గంటలను పెంచి కార్మికుల హక్కులను కాలరాస్తున్న విధానాలను విడనాడి యధా విధంగా పని గంటలను కొనసాగించాలని ఏఐటీయూసీ కార్మిక సంఘం తరపున డిమాండ్ చేశారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని, విద్యుత్ ప్రైవేట్ పరం చేయటాన్ని వెంటనే ఆపాలని కోరతూ నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కోశాధికారి డి. బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు చౌలూరు రవికుమార్ హిందూపురం తాలుకా కార్యదర్శి మారుతీ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి, ఆటో యూనియన్ కార్యదర్శి నౌషాద్, ఏఐటీయుసి నాయకులు అన్వర్, జియా తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

### రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

### విద్యార్థుల చేత భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన బెలుగుప్ప సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొదట కరెస్పాండంట్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఒక నిర్దిష్టమైన పాలనను అందించాలన్న ఉద్దేశంతో దేశంలోని మేధావులంతా వివిధ దేశాల రాజ్యాంగాన్ని పరిశీలించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిర్వహణలో 11సార్లు సమావేశం నిర్వహించి 165 రోజుల చర్చ జరిగిన అనంతరం రాజ్యాంగం రచనకు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులతో రాజ్యాంగాన్ని రచించారు. 1949 నవంబర్ 26న మన రాజ్యాంగం పరిషత్తులో ఎంపిక చేసుకొని శాసనంగా రూపొందించబడిందన్నారు. 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమరావతిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, మంత్రి వర్గం పర్యవేక్షణలో విద్యార్థులకు నిర్వహించిన మాక్ అసెంబ్లీని ఐఎఫ్పి ప్యానెల్ లో విద్యార్థులకు చూపించారు. చివరగా భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మారెన్న, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం సంధ్య, భారతి, శైలజ, రషీద, ఎర్రిస్వామి, మమత, నాగవేణి, శిరీష, మాల శ్రీ, నవీన, అంజలి, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



కుందుర్పి, మేజర్ న్యూస్ : 76వ భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ రాధాస్వామి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోపి అధ్యక్షతన భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో మాధవి మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రత్యేకతను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. శ్రీ రాధాస్వామి పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశీలరాజు బహుమతులు అందించారు. అలాగే ముఖ్య అతిథులు పెద్ద నరసింహప్ప, రామ్మూర్తినాయుడు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక సామూహిక ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ పెద్ద నరసింహప్ప, కుందుర్పి చెరువు కమిటీ చైర్మన్ రామ్మూర్తినాయుడు, రాధాస్వామి పాఠశాల సిబ్బంది రంగనాయకులు, హనుమంతరాయుడు, దిలీప్, యామిని, ఉమాదేవి, తేజస్విని హరిత, ప్రతిభ, వీరాదేవి, మౌనిక కేరళ ఉపాధ్యాయులు ప్రణీత దయల్ ,షైనీ దయల్ మరియు హైస్కూల్ ఉపాధ్యాయ బృందం సుబ్బరామప్ప, హనుమంతప్ప, సచివాలయ సిబ్బంది సత్యనారాయణ, గౌరి, రామాంజినేయులు, మహేష్, దమోదర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వరి, సురేష్, లోకేష్, రాజా పాల్గొన్నారు.

## సూపర్ అధ్యక్షా..!!

### మాక్ పార్లమెంట్లో అదరగొట్టిన ఆపిలేపల్లి విద్యార్థులు



కుందుర్పి, మేజర్ న్యూస్ : దీక్ష ప్రజా సమస్యల పరిష్కరించాలని మీద్వారా కోరుకుంటున్నా అంటూ ఆపిలేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన మాక్ పార్లమెంట్ అందరిని ఆకట్టుకుంది. భారత రాజ్యాంగ 76 దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిసి తిమ్మప్ప అధ్యక్షతన మాక్ పార్లమెంట్ ను పాఠశాల విద్యార్థులతో బుధవారం ఏర్పాటు చేశారు. స్పీకర్ గా శిరీష వ్యవహరించగా పార్లమెంటు సభ్యులుగా మైనేంద్రి, అలేఖ్య, మౌనిక, ప్రవంతి, శ్రీలేఖ, రాధిక, అనూష, బిందుశ్రీ, ప్రతిపక్ష సభ్యులుగా మణి, దీక్షిత్ తమ పాత్రలను చక్కగా నిర్వహించారు. అధ్యక్ష వెనకబడిన ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయి మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం వాటిని పరిష్కరించాలంటూ సభ దృష్టికి సమస్యలు తీసుకోరావటం అనేది అందర్నీ ఆకర్షించింది. పార్లమెంట్ ను తలపించే రీతిలో విద్యార్థులు నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమం చక్కగాసాగింది. వ్యాసరచన పోటీల్లో విజేతలకు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మెన్ పద్మమారుతి, ఉపాధ్యాయులు జయశ్రీ, లక్ష్మన్న, పరమేశ్వర్, అనసూయమ్మ, సుగుణ, స్వరూపరాణి, వ్యాయమ ఉపాధ్యాయిని రేణుకమ్మ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ దినోత్సవం



కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులు వైయస్సార్సీపి పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదించబడిన సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల జడ్పిటిసి గుదేళ్ళ నాగరాజు, టౌన్ కన్వీనర్ వెంకటప్ప, మైనార్టీ విభాగం అధ్యక్షుడు దాదు, ఆర్థిక విభాగం అధ్యక్షుడు కిరణ్, ఒంటారెడ్డిపల్లి వెంకటేష్, రామస్వామి, గోపి, విల్సన్, రాజు, నగేష్, శివ ప్రసాద్, జయప్ప, బ్రహ్మ, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఘనంగా 76 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు డా బిఆర్ అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేసి, భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ప్రేరణను గుర్తు చేసుకుంటూ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో బుదవారం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ నరేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షులు ఎం ఎచ్ ఇనాయతుల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పౌరులందరికీ ఆర్థిక, సామాజిక రాజకీయ సమానత్వం కల్పించేలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వం లో రూపొందించబడిన భారత రాజ్యాంగం ప్రపంచ ప్రసిద్ధిగాంచిందిన్నారు. అనంతరం భారత రాజ్యాంగ పుస్తకాలను డీసీసీ అధ్యక్షుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కిపాయితుల్లా తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఘనంగా నిర్వహించారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల సలహాదారు రామాంజనేయులు మాట్లాడుతూ మనం ఇంత స్వేచ్ఛగా తిరుగుతూ, ఉద్యోగాలు పొందుతూ ఓటు హక్కు పొందడం మహనీయుడు అంబేద్కర్ చలువేనని కొనియాడారు. అంబేద్కర్ ముందు ఆలోచనతో దేశం లోని అనగారిన వర్గాల ప్రజలకు రాజ్యాంగ ఫలాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగులప్ప,ఉపాధ్యక్షుడు సురేష్,గౌరవ సలహాదారు రిటైర్డ్ ఏఎస్సై లక్ష్మీనారాయణ,రామాంజినేయులు, మండల ప్రధాన కార్యదర్శి దొడ్డప్ప, ఫీల్డ్ అసిస్టెంట్లు నవీన్, ఆంజనేయులు,గ్రామ కమిటీ అధ్యక్షులు రవిచంద్ర, ఆదినారాయణ, గంగాద్రి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.





## ఎ.ఆర్.రొప్పం గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవాల నిర్వహణ..

**మడకశిర రూరల్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్,రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 24 నుండి 29 వరకు రైతన్న మీకోసం కార్యక్రమం కొనసాగుతు వుంది. ఈ సందర్భంగా..సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల ఎ.ఆర్.రొప్పం గ్రామంలో వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తిమ్మప్ప,అనంతపురం, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు,భాస్కర్ రావు,లక్ష్మణ్,లు పాల్గొన్నారు.అనంతరం గ్రామంలోని ప్రతి రైతు ఇంటి వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి పంచ సూత్రాల సందేశము రైతులకు అందజేసారు.అనంతరం రైతులకు నీటి వినియోగ ఆవశ్యకత,డిమాండ్ ఆధారంగా పంటల సాగు, చిరుధాన్యాల సాగు ప్రోత్సహించడం,వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులను పాటించడం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించేలాగా రైతులకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగినది. మరియు ఎస్సీ,ఎస్టీ, రైతులకు వంద శాతం సబ్సిడీతో డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ పరికరాల పంపిణీ,పది ఎకరాల లోపు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీతో పంపిణీ వంటి కార్యక్రమాలపై రైతులకు వివరించారుఈ కార్యక్రమంలోతెదేపా,నాయకులు రామచంద్ర, రైతు సేవ కేంద్రం సిబ్బంది, వీఆర్వో,సచివాలయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 76 వ రాజ్యాంగ దినోత్సవం

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** బుధవారం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీసీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు షబ్బీర్, తిప్పేపల్లి సర్పంచ్ రామచంద్రారెడ్డి చేతుల మీదుగా పూల మాల వేసి ఘనంగా 76 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం లోనే ప్రతి పౌరుడికి రాజ్యాంగం అనేక రకాల హక్కులను అందించి సమాజంలో పేద వర్గాల అభ్యున్నతికి భారత రాజ్యాంగం ఎంతగానో దోహదపడిందని తెలిపారు. రాజ్యాంగం అమలు లోకి రాని రోజుల్లో అనగారిన వర్గాలకు సమాజంలో ఏమాత్రం గౌరవం లేని రోజులు నుండి ఎంతో విలువలతో కూడిన జీవితాన్ని ప్రతి పౌరుడికి ప్రసాదించి పెట్టింది రాజ్యాంగం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేళ్ల బావన్న, వంచిరెడ్డిపల్లె కిష్టప్ప ,కత్తి ఆనంద్, ధార శేఖర్, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నా మీకోసం కార్యక్రమం

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని కొండకమర్ల 2 గ్రామ సచివాలయం పరిధిలోని వీరప్పగారి పల్లి లో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని బూత్ కన్వీనర్ విడగొట్టు. ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినటువంటి వచ్చే ఐదు సంవత్సరాలలో రైతును రాజు చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నాం. రైతులు వీటిని అనుసరిస్తూ తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయన్నారు.నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మంచి మద్దతు అని, ఇవే కాకుండా ప్రభుత్వం నుంచి వివిధ సబ్సిడీలు గురించి కూడా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి. రామచంద్ర, పి ఐ.చంద్ర, శ్రీనివాసులు, ఎం. చెన్నకేశవులు,ఎస్. ఆంజనేయులు, బి.నారాయణ, కేశవ, నాగరాజు, నరసింహులు, నాగప్ప, ఈశ్వరయ్య, వై. గంగాద్రి, కొండప్ప,రైతు సేవ కేంద్రం అధికారి బి. ఆంజనేయులు నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రైతన్న మీకోసం కార్యక్రమం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హిందూపురం శాసనసభ్యులు, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం చిలమత్తూరు మండలం లోని వీరాపురం గ్రామం నందు తెలుగుదేశం పార్టీ హిందూపురం నియోజకవర్గ క్లస్టర్ కో కన్వీనర్ వి. యన్ గంగప్ప, వీరాపురం గ్రామ పంచాయతీ వ్యవసాయ సహాయక అధికారి సాంబశివ ఆధ్వర్యంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరాపురం గ్రామం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన అన్నదాత సుఖీభవ మంజూరు పత్రాలు 36 మంది రైతులు లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ రెండో విడత రూ. 7000 రైతుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వ్యవసాయ సహాయ అధికారి సాంబశివ, డిజిటల్ అసిస్టెంట్ జనార్దన్, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ గోవిందప్ప, శివప్ప, ఓబులమ్మ, రైతు సుబ్బి రెడ్డి, రాము ఇతర రైతులు పాల్గొన్నారు.

## తాటిమానుగుంతలో రైతన్న మీకోసం కార్యక్రమం



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** నంబులపూలకుంట మండలం లోని పదమరనడింపల్లి పంచాయతీ తాటిమానుగుంత, భీమనబోయనిపల్లి బుధవారం గ్రామంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాను సారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని టిడిపి నాయకులునిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ లోకేశ్వర్ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ వీఆర్వో దీపికా, వెటర్నరీ అసిస్టెంట్ మహబూబ్ భాష, సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు విజయ కుమార్ యాదవ్, రాజశేఖర్ యాదవ్, రత్నమయ్య, రామకృష్ణ ,వెంకటస్వామి, శంకర్, మహేష్, చెన్నయ్య, సుధాకర్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు రెడ్డప్ప, రమేష్,ముతన బాబు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు కల్పించిన లబ్ధిని వ్యవసాయ అధికారులు వివరించారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ బిల్లులు రద్దు చేయాలి

### సిపిఎం పోలీస్ బ్యూరో సభ్యులు బి వి. రాఘవులు డిమాండ్

### కదిరిలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**కదిరి ,మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ బిల్లులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి బివి రాఘవులు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసి, దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం పాత చట్టాలలో ఉన్న కొద్దిపాటి హక్కులను కూడా రద్దు చేసి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చిందని విమర్శించారు.కార్మికులకు కనీస వేతనం అడిగే హక్కు,సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు లేకుండా చేయడం మన రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీయడమేనని విమర్శించారు. కార్మికుల సంక్షేమం కోసమే పనిచేస్తున్నామని చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రభుత్వ శాఖలు, పథకాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికుల పాలిట శాపంగా ఉన్న లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు 42 రోజుల పాటు సమ్మె చేస్తున్న శిబిరానికి వచ్చి మద్దతు తెలిపిన టువంటి చంద్రబాబు నాయుడు, లోకేష్ లు అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నా అంగన్వాడీలకు జీతాలు ఎందుకు పెంచలేదో చెప్పాలన్నారు. తెలుగుదేశం కూటమి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఎల్ నరసింహులు, నాయకులు లక్ష్మీ నారాయణ,సాంబశివ, బాబ్జాన్, జగన్మోహన్, రామ్మోహన్, ముస్తాక్, రాజారెడ్డి, గోవిందు, ఒడిసి రమణ, నాగరాజు, నాగిరెడ్డి వేమన్న, శివన్న, శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి అంగన్వాడి నాయకురాళ్లు సుజాత, ప్రమీలమ్మ, రంగమ్మ, రాధ, మొక్క ప్రియ, లక్ష్మీదేవి, చంద్రకళ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు అంజి నమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య స్వచ్ఛంద సంస్థ పై అధికారులకు ఫిర్యాదు చేసిన ప్రజాసంఘాల నాయకులు



**హిందూపురం మేజర్ న్యూస్: –** ప్రభుత్వానికి తోడు స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజానికి సేవ చేస్తామని నమ్మబలికి ఓ ప్రక్క ప్రభుత్వం మరో వైపు దాతల సహకారం ద్వారా విరాళాల సేకరించి ఇందులో అంతో ఇంతో సమాజానికి సేవ చేసి మిగతా మొత్తం కాజేస్తుంటారు.అందులో భాగంగానే హిందూపురం ప్రాంతంలో గత కొన్ని ఏళ్లు గా చైతన్య స్వచ్ఛంద సంస్థ సేవలు అంతంత మాత్రమేనని ఇది కూడా ప్రచారాలకే పరిమితమైందని ఈ సంస్థ పట్ల సమగ్రంగా విచారణ చేయాలని హిందూపురం పట్టణంలో సంబంధిత అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తూ సంస్థ నిర్లక్ష్యం పట్ల ప్రజా సంఘాల నాయకులు అధికారులతో వాపోయారు, ఈ సందర్భంగా పట్టణంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ ఐ వి పై అవగాహన సదస్సు నిర్వహించారు,ఈ విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు ఉమర్ ఫరూక్, ఉదయ్ కుమార్,బి ఎస్పీ శ్రీరాములు, కొల్ల కుంట నాగరాజ్ ,ఊట్కూర్ నాగరాజ్, గిరిజన సేవా సమితి సభ్యుడు ఎరుకల శంకరయ్య తదితర నాయకులు చైతన్య సంస్థ పట్ల సమగ్రంగా విచారణ చేయాలని అధికారులకు విన్నవించారు, కొన్ని ఏళ్లుగా చైతన్య సంస్థ ద్వారా ఎయిడ్స్ వ్యాధి పరిరక్షణ కోసం పని చేస్తుందని అయితే నిజమైన వ్యాధిగ్రస్తులకు ఆ సంస్థ సేవలు ఏమాత్రం లేవని ఆరోపించారు, కొన్ని నెలల క్రితం ప్రజా సంఘాల నాయకులు మానవత్వంతో ఎవరు లేని అనాథ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తు డు గుర్తించి అతనికి కావలసిన కనీస సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.చైతన్య సంస్థ ఇలాంటి వారికి అండగా నిలుస్తుందని తెలుసుకొని వారి ఆధీనంలోకి పంపడం జరిగిందన్నారు,అయితే రెండు రోజులకే వ్యాధిగ్రస్తుడికి బయటికి పంపారు తద్వారా ఆ వ్యక్తి చనిపోయేంత వరకు తామే సేవలు చేసి ఆఖరికి అంత్య క్రియలు కూడా చేయడం జరిగిందన్నారు.ఏదేమైనప్పటికీ ఎయిడ్స్ వ్యాధి నివారణ పేరుతో లక్షలాది రూపాయల దుర్వినియోగం చేస్తున్న సంస్థ పట్ల సమగ్రంగా విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం సమర్పించారు.ఈ విషయం తెలుసుకున్న సమస్త నిర్వాకుడు సంఘటన స్థలానికి చేరుకొని తన పైనే ఫిర్యాదు చేస్తారంటూ ప్రజా సంఘాల నాయకుల పై వాదనకు దిగాడు. సేవల పేరుతో ప్రభుత్వము నుండి లక్షలాది రూపాయల కాజేస్తున్న మీరా సేవ చేసేది అంటూ ప్రజా సంఘాల నాయకులు నిర్వాహకుడపై మండిపడ్డారు.సమాచార హక్కు చట్టం మేరకు వివరాలు సేకరించి నీ అవినీతిని బయటపెడతామని ప్రజా సంఘాల నాయకులు తెగేసి చెప్పారు.

## పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియను చేపట్టండి

### - కలెక్టర్ ఆనంద్ కు వినతి పత్రం అందజేసిన ఉద్యోగ సంఘాలు



**మడకశిర, మేజర్ న్యూస్:** పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 ఉద్యోగుల ప్రమోషన్ కౌన్సిలింగ్ ను వెంటనే పూర్తి చేసి 120 మంది పంచాయితీ కార్యదర్శి ఉద్యోగులకు కౌన్సిలింగ్ ప్రక్రియను పునః ప్రారంభించాలని బుధవారం పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 ఉద్యోగ సంఘాలు అనంతపురం జిల్లా కలెక్టర్ ను వినతి పత్రం ద్వారా విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియ ను కొందరి అభ్యర్థన మేరకు వాయిదా వేయడం జరిగిందన్నారు. రోస్టర్ లో ఎటువంటి తప్పిదాలు లేవని ఇదివరకే సంఘ సభ్యులు కూడా జిల్లా పంచాయతీ అధికారి వారికి తెలియజేశామన్నారు. తమ పదోన్నతుల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆనంద్ ను ఉద్యోగుల సంఘం సభ్యులు వినతిపత్రం ద్వారా విన్నవించారు. అనంతరం కలెక్టర్ ఈ విషయంలో సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత ఉన్నత అధికారులతో చర్చించి తగు చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘానికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ సభ్యులు ఉమేష్, మారుతి నాయుడు, నాగభూషణ, మల్లికార్జున, అభిలాష్ రెడ్డి, నూర్ మహమ్మద్, శ్రీకాంత్, ఎడ్వర్డ్ క్లింటన్, సాదిక్ వలి, బాబ్జి నాయక్ మరియు ద్వారకానాథ్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఎల్ఐసి సిబ్బంది నిరసన



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** లేబర్ కోడ్‌లు కార్మిక వ్యతిరేకమని, కార్పొ రేట్ సంస్థలకు మాత్ర మే మేలు చేస్తాయని, వాటిని వెంటనే రద్దుచేయాలని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కదిరి శాఖ అధ్యక్షుడు రఘునాథ రెడ్డి డిమాండ్ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి ఎస్. శ్రీనివాసులు ఆధ్వర్యం లో బుధవారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో జరిగిన నిరసన వ్యక్తం చేశారు. మాట్లాడుతూరెగ్యులర్ ఉద్యోగాల బదులు ప్రభుత్వం ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ద్వారా 'హైర్ అండ్ ఫైర్' విధానం తీసుకొచ్చిం దన్నారు. ప్రభుత్వ రంగంలో, బ్యాంకుల్లో అప్రెంటిస్, తాత్కాలిక నియామకాలు పెరిగా యని అన్నారు. సమ్మెకు నోటీసు 14 రోజుల నుండి 60 రోజులకు పెంచి, కన్సిలియేషన్–ఆర్బిట్రేషన్ పేరుతో కాలయా పన చేసి సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తున్నారన్నారు. గ్రీవెన్స్ రెడ్రెసల్ కమిటీ లకు, వర్క్స్ కమిటీల కు ఛైర్మన్ యాజమా న్య ప్రతినిధి ఉంటే కార్మికులకు న్యాయం దక్కుతుందా? అని ప్రశ్నించారు.ప్రభుత్వం మహిళలకు రాత్రి పూట పని చేయడా నికి అవకాశం ఇచ్చి, వారి భద్రతకు పూచీ పడకుండా కార్పొరే ట్లకు బానిసలుగా మారుస్తున్నారన్నారు. సామాజిక భద్రతపై మాటలు మాని, అందరికీ పాత పెన్షన్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 14 ఏళ్ల పిల్ల లను ట్రేడ్ యూని యన్ సభ్యులుగా చేర్చుకునే అవకాశం ఇవ్వడం బాల కార్మిక వ్యవస్థను పరోక్షంగా ప్రోత్సహించడమే అన్నారు.అసంఘటిత రంగ యూనియన్ నాయకుల్లో కనీసం 50 శాతం ఆ సంస్థ కార్మికులే అయి ఉండాలనేనిబంధనతో సంఘాలను దెబ్బ కొట్టాలనిచూస్తున్నారని అన్నారు. ఎల్ఐసి లో 86 శాతం మంది ఉద్యోగులకు ప్రాతిని ధ్యం వహిస్తున్న , తమ యూనియన్ఎ.ఐ.ఐ.ఇ.ఎ. కు తక్షణం గుర్తింపు ఇవ్వాలని అన్నారు.వివాదాస్పదమైన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వారునినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కామ్రేడ్లు ఎల్.శివభారతి, హేమావతి, ఇతర నాయకులు నరేష్, ఆనంద రెడ్డి, నవీన్, వెంకట రమణ, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖలు

**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 26:** మండలంలోని తమ్మడేపల్లి గ్రామ సచివాలయం నందు రైతు సేవా కేంద్ర పరిధిలో రైతులు పద్మ సిద్దేశ్ కుమార్ ఇంటి నుండి రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ తమడేపల్లి గ్రామంలోని రైతుల ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసినటువంటి వ్యవసాయంలో ఐదు సూత్రాలను తెలియజేసి అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశం తెలియజేసి రాబోయే ఖరీఫ్, రభీ పంట కాలాలకు సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవడంపై అవగాహన ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల అధికారులు, వెటర్నరీ అసిస్టెంట్లు రవికుమార్, సచివాలయ సిబ్బంది మహాలక్ష్మి, మోహన్, రైతులు పాల్గొనడం జరిగింది.



## భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జరుపుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణానికి ప్రాణ త్యాగం చేసిన మహానుభావులు విలువలు భావాలు ప్రతి పౌరుడు జీవితాన్ని రాత దీపమని తెలిపారు. సమాజ మానవత్వం విద్య అవకాశాలు ప్రతి ఒక్కరికి అందాల పనిచేయడమే మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందు,ఎం ఎం జె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మధ్యాహ్నప్ప, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ తాలూకా అధ్యక్షులు ఉలిగప్ప, సిపిఐ దుర్గప్ప,ఎం ఎం జె ఎస్ తాలూకా అధ్యక్షులు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన టిడిపి నాయకులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పెనుగొండ పట్టణంలోని మడకశిర రోడ్డు నందు గల పార్లమెంట్ సభ్యులు బి.కే పార్థసారథి కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవం ను పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పిం చారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కె. పార్థసారథి, యువనేత శశి భూషణ్ పటేల్ నాయకత్వంలో వేడుకలను నిర్వహించడం జరిగిందని నాయకులు వివరించారు. రాజ్యాంగ దినోత్సవం ప్రాముఖ్యతను, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సేవలు నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.**
**బుక్కపట్నం మండలంలో వైసీపీ నుంచి 36 కుటుంబాలు ఎంఎల్ఏ సింధూర రెడ్డి సమక్షంలో టిడిపిలోకి చేరిక**

**బుక్కపట్నం మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సాధ్యమని భావించి టిడిపిలోకి పలు కుటుంబాలు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో వైసిపి నుంచి చేరారు. బుకపట్నం మండలం కొత్తకోట పంచాయతీ యర్లంపల్లి గ్రామానికి చెందిన 36 కుటుంబాలు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ లోకి చేరాయి. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి టీడీపీలో చేరామని వారు పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్ ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండలం కొత్తకోట పంచాయతీ కి చెందిన మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ కేశప్ప సూరి రవి ఆధ్వర్యంలో యార్లం పల్లి గ్రామానికి చెందిన చిన్న కిష్టప్ప ఆదినారాయణ కవిత లలితమ్మ గంగాద్రి రాజమ్మ వెంకటేష్ గంగాద్రి చిరంజీవి తిరుపాల్ గంగమ్మ నర్సమ్మ నాగేంద్ర సుభద్ర లక్ష్మి నరసమ్మ రామలక్ష్మి జ్యోతి రవి సరస్వతి లక్ష్మీనారాయణమ్మ సవిత సాయికుమార్ తో పాటు పలువురు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టిడిపి కండువా వేసుకొని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల టిడిపి కన్వీనర్ మల్లి రెడ్డి ,గంగాధర్ ,చెన్నకృష్ణ ,తోపాటు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

## - మడకశిర యుటిఎఫ్



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న అంబేద్కర్ సర్కిల్ వద్ద బుధవారం యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి ఎన్ మాలింగప్ప, మా లింగప్ప జోగప్ప, మూడ్ల గిరియప్ప ఆధ్వర్యంలో రాజ్యాంగ దివాస్ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు కే. భూతన్న, కార్యదర్శి డి.నరసింహప్ప మాట్లాడుతూ, ప్రపంచంలో భారత రాజ్యాంగం నేటికీ చెక్కుచెదరకుండా ఉండడానికి కారణం భారత రాజ్యాంగ పితామహుడు, దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడైన బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అని వారు తెలిపారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రా తత్వం వంటి నాలుగు స్తంభాలచే నిర్మితమై అందులో పొందపరచిన సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర వంటి ఉన్నత భావనలు భారతీయుల జీవనాడిగా, ఆత్మగా రూపొందిన రాజ్యాంగం మరో వందేళ్లు అయిన ఈ జగతిలో వర్ధిల్లే విధంగా చేయడం లో ప్రపంచ మేధావి, భారత రత్న అవార్డు గ్రహీత అణగారిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవిశ్రాంత కృషి దాగుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నరసింహమూర్తి, నంజప్ప, ఓబుల కృష్ణ, మహంతేష్, దేవరాజ్, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లోకోజుపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులకు రాజ్యాంగ ప్రాధాన్యం, ఉద్దేశ్యం, పౌరుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివశంకర్ మాట్లాడు తూ "దేశ ప్రజలకు న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను అందించేందుకు రాజ్యాంగం రూపొందించబడింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగం అమల్లోకి రావడంతో ప్రజా స్వామ్యం మరింత బలపడింది" అన్నారు. రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్. అంబేద్క ర్ సేవలను విద్యార్థులకు వివరిం చారు. 76 ఏళ్ల రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించు కొని గ్రామ విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామస్తులు కలిసి ఉపాధ్యా యులకు స్మారక షీల్డ్‌ను బహూకరించి సన్మానించారు. పిల్లల్లో రాజ్యాంగంపై చైతన్యం పెంపొందిం చేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మొహిద్దిన్, మల్లయ్య, గోపాలు, అంగన్వాడీ టీచర్ లక్ష్మీదేవమ్మ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్వీ కళాశాలలో ఘనంగా సంవిధాన్ దివస్




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి అధ్యక్షతన ఎన్ .యస్.యస్ యూనిట్స్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ .వి .ప్రసాద్ హాజరై ముందుగా అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం విద్యార్థులును ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావులేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయంటే అది రాజ్యాంగం గొప్పతనమే. ఈ ప్రపంచంలో పలు దేశాలు తమ రాజ్యాంగానికి తగ్గట్లు నడుస్తున్నాయి. మరికొన్ని తమ మత ఆచారాల ఆధారంగా పాలించబడుతున్నాయనీ, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని మన రాజ్యంగానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. అందరినీ సమానంగా చూడాలని.. అందరికీ అవకాశాలివ్వాలని, ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించొచ్చని, ఎవరికైనా ప్రశ్నించే హక్కు ఉంటుందని, ఎవరైనా రాజకీయాల్లోకి వచ్చి అధికారాన్ని చేపట్టొచ్చని.. ఇలా అనేక హక్కులన్నీ కూడా రాజ్యాంగం కల్పించినవే అని అన్నారు.అలాగే విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు.కళాశాల ఏ ఓ శ్రీనాథ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26న ఇండియా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోందనీ, దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారనీ తెలిపారు.1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుంది. అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ... రాజ్యాంగాన్ని స్వీకరించిందని ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారత్‌లో రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ .యస్.యస్ పిఓలు జి.ఆనంద్ బాబు,టి .సుదర్శన్ రెడ్డి ,అధ్యాపకులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం: సిపిఐ

**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద భారత రాజ్యాంగం అమలై 75 సంవత్సరాల సందర్భంగా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాలతో జోహార్ అంబేద్కర్ నినాదాలు చేస్తూ, సిపిఐ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని అన్నారు. స్వతంత్ర భారతదేశం గణతంత్రంగా అవతరించిన తరువాత, కులం, మతం, జాతి, లింగం అనే తేడాలేమీ లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగం రూపొందించబడిందని ఆయన పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం, ప్రజల రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయాల సాధన కోసం రాజ్యాంగం మార్గదర్శకం అవుతుందని చెప్పారు. లౌకికవాదం, స్వేచ్ఛ, సమానత్వం సిద్ధాంతాలను కాపాడేందుకు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి, సిపిఐ సహాయ కార్యదర్శి మారుతి రెడ్డి, సీనియర్ నాయకుడు డి. బాబు, కార్యవర్గ సభ్యులు చాంద్ భాషా, నౌషాద్, శివ, లింగప్ప, అన్సార్, ముంతాజ్, మబ్జన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం నిర్వాహకుడు అరెస్ట్



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** పెద్దవడుగూరు మండలం చింతలచెరువు గ్రామంలో క్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ మాకు రాబడిన సమాచారం మేరకు గ్రామానికి చెందినటువంటి రామ్మోహన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఆంధ్ర కి చెందిన 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకున్నట్లు తెలియజేశారు. గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్య కలపాలు నిర్వహించిన మాకు సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలియజేశారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సచివాలయం ఒకటి వద్ద సర్పంచ్ పంచ రత్నమ్మ, కార్యదర్శి నరేష్ కుమార్ ఆధ్వ ర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వ సత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ సాంఘి క ఆర్థిక రాజకీయ న్యాయాన్ని,ఆలోచన, భావ ప్రకటన, విశ్వాసము ధర్మము. ఆరాధనలతో. స్వేచ్ఛను అంతస్తు లోను అవకాశము లోనూ సమానత్వ మును చేకూర్చుటకు, వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యతను, అఖండతను తప్పక రక్షిస్తూ సౌభ్రత్వ త్యాన్ని, పెంపొందిం చుటకు సత్యనిష్టాను పూర్వకముగా తీర్మానించుకుని 26 నవంబర్ 1949 న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు సమర్పించు కుంటున్నట్లు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ నూరుద్దీన్, వెటర్నరీ అసిస్టెంట్ రాహుల్ నాయక్, మహిళా పోలీసు పైమూన్, డిజిటల్ అసిస్టెంట్ మెహతాజ్, హార్టికల్చర్ హరిత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతన్న సమస్యలు పరిష్కరించడమే రైతన్న మీకోసం


## సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రైతన్నల సమస్యలను తక్షణమే పరిష్కరించ డం కోసం రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టిం దని తలమర్లవాండ్ల పల్లి సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తలమర్లవాండ్లపల్లి పంచాయతీ ఎర్రగుం టపల్లిలో వ్యవసాయ అధికారులు నిర్వహిం చిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం ఎనలేని సేవలను అందిస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటి కే రైతన్నల ఖాతాల్లో ఇప్పటికే జమ చేయడం జరిగిందని తెలిపారు. సబ్సిడీలో రైతన్నలకు అందిస్తు న్న ప్రత్యామ్న పంటలను రైతన్నలు సద్వినియోగం చేసు కోవాలని, రైతులకు పారదర్శకంగా పాలన అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వాన్ని దన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతన్నలు తమ సమస్యలను అధికా రులు దృష్టికి తీసుకు వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి. వ్యవసాయ శాఖ సిబ్బంది హరిత, సచివాల సిబ్బంది, రైతన్నలు తదితరులు పాల్గొన్నారు.



# జనసేనలోకి వెల్లువలా చేరికలు

## జనసేన అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ సమక్షంలో జిల్లా సహాయ కారదర్శి శివ ఆధ్వర్యంలో 50 మంది చేరిక



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** జనసేనలోకి చేరికలు వెల్లువెత్తాయి. జనసేన అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ సమక్షంలో పరిగి శివ ఆధ్వర్యంలో 50 మంది చేరగా.. వారికి అనంతపురం సప్తగిరి సర్కిల్ జనసేన పార్టీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు టి.సి.వరుణ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు.. కూటమి ప్రభుత్వ విధానాలు.. ఉపముఖ్యమంత్రి పనితీరును ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని నూతనంగా పార్టీలోకి చేరిన నాయకులకు టిసి వరుణ్ పిలుపునిచ్చారు. అన్నివేళలా మీకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ లు వాసగిరి మణికంఠ, సాకే మురళి, మంజునాథ్ గౌడ్, సాకే పవన్ కుమార్, ఈడిగ కుమార్, బాల్యం రాజేష్, జిల్లా కార్యదర్శులు వి.సురేష్, జిల్లా సహాయ కార్యదర్శులు వెంకటేష్, మండల అధ్యక్షులు జబీవుల, సంతోష్, మహేష్ వీరమహిళలు మంజుల, సుందరి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 26:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన కార్యాలయ లో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం జరిగింది అలాగే రాజ్యాంగం దాని ఆవశ్యకత పై వివరించడం జరిగింది అనంతరం రాజ్యాంగ పీఠిక చదివి వినిపించారు. అలాగే రాజ్యాంగ పీఠిక కు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించడం జరిగినది, ఈ సందర్భంగా డాక్టర్ డియం ఎచ్ ఓ ఈ బి దేవి మాట్లాడుతూ ఈరోజు ఎంతో ముఖ్య మైన రోజని ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన , రాజ్యాంగం ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందిందని రాజ్యాంగంలో భారత దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు అందించే ల అలాగే స్వేచ్ఛ సమానత్వంతో జీవించేలా సమాన గౌరవం పొందేలా మౌలిక హక్కులు, మౌలిక కర్తవ్యాలు, విదాన మార్గదర్శకాలు, గురించి వివరించడం జరిగిందని దీని పై ప్రజల్లో అవగాహన కల్పించాలని వారిలో చైతన్యం పెంపొందించాలని అట్టడుగునా ఉన్నటువంటి పేదలందరికీ కూడా సమ న్యాయం వర్తింపచేయాలని మంచి విలువలతో కూడినటువంటి సేవలను సమాజానికి ఉపయోగ పడేవిధంగా విధంగా అందరూ పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో పనిచేయుచున్న వైద్య ఆరోగ్య సిబ్బంది వైద్యాధికారులు అందరూ ఇటు వంటి మహనీయుల



స్ఫూర్తితో క్షేత్ర స్థాయిలో ఉన్న అందరికి ఆరోగ్య ఫలాలు అందించాలని తద్వారా మనం జిల్లాలో ప్రధమంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు , డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ విష్ణుమూర్తి, ఏ ఓ. గిరిజా మనోహర్ రావు ,డెమో నాగరాజు, హెచ్ ఇ ఇ ఒ, ఎం, త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఓ , గంగాధర్, మరియు సీనియర్ అసిస్టెంట్స్ కమలాకర్ రాజు, అశోక్, రాజేష్, రంగనాథ్, మల్లికార్జున మరియు సిబ్బంది పాల్గొన్నారు,

# నైపుణ్య అభివృద్ధి, స్వయం ఉపాధి పై ఎస్వీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులకు ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ , ఎం ఎస్ ఎం ఈ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల్లో స్టార్టప్ సంస్కృతి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధిపై అవగాహన పెంచేందుకు ఎంట్రీ ప్రిన్యూ షిప్ అవగాహన కార్యక్రమం కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత ఉద్యోగాలను ఆశించకుండా ఉద్యోగ దాతలుగా మారే ప్రయత్నం చేయాలని, విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమని, కళాశాల ఐఐసీ ఎల్లప్పుడూ స్టార్టప్ , ఇన్నోవేషన్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్య అతిథులుగా డిఎస్ డిఓ పి.వి.ప్రతాప్ రెడ్డి ప్రసంగిస్తూ స్టార్టప్‌లు, ఇన్నోవేషన్, మార్కెట్ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి గురించి విద్యార్థులకు విశదీకరించారు. కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ ఆర్ .హెచ్ .వంశీనాథన్ ప్రసంగిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ఎమ్మెస్ ఎం ఈ పథకాలు, రుణ సదుపాయాలు,బిజినెస్ ప్రణాళిక వంటి కీలక అంశాల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఐఎల్ఓ



రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో స్టార్టప్‌లు ,చిన్న పరిశ్రమల ద్వారా అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని వాటిని సక్రమంగా వినియోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో శ్రీనాథ్అ, కన్వినర్ డా.యస్.రిజ్వానా బేగం,ప్లేస్మెంట్ అధికారి యస్.సాయిరాం, అదనపు జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యనిర్వాహకులు పిజి.జగన్ యాదవ్, జేఎన్టీయూ విశ్వవిద్యాలయ నైపుణ్యాభివృద్ధి అధికారి యస్.రఫీ,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎంఓను కలిసిన దివ్యాంగ సంఘాల నాయకులు

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 26:** అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం ఏపీఎస్ఆర్టీసీ బస్సు డిపోలో పనిచేస్తున్న హెడ్ క్లర్క్ శివప్రసాద్ పైన అనంతపురం రీజనల్ మేనేజర్ ఆఫీస్ నందు పిఓ చంద్రాయుడు ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.హెడ్ క్లర్క్ శివప్రసాద్ దివ్యాంగులు బస్సు పాసుల కోసం బస్సు డిపోకు వెళ్తే వికలత్వం పేరుతో దూషించడమే కాకుండా బస్సు పాసులు కూడా ఇవ్వని దుస్థితి. ఇదే విషయంపై శనివారం 22వ తేదీన కళ్యాణదుర్గం బస్సు డిపో ఎదురుగా ధర్నా కూడా నిర్వహించడం జరిగింది. స్పందించిన సిఐ గారు హెడ్ క్లర్క్ మీద ఎఫ్ఐఆర్ కడతామని హామీ ఇచ్చారు. బుధవారం ఆర్ఎంఓ ఆఫీస్ నందు రీజినల్ మేనేజర్ శ్రీలక్ష్మి అందుబాటులో లేకపోవడంతో పిఓ ని కలిసి హెడ్ క్లర్క్ శివప్రసాద్ ను వెంటనే సస్పెండ్



చేయాలని కోరడం జరిగింది. మేము ఇచ్చిన ఫిర్యాదు పైన ఆర్ఎం తో సంప్రదించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోలలో వికలాంగులకు రాయితీతో ఇస్తున్న బస్సు పాసుల సమయంలో వీల్ చైర్ మరియు కుర్చీలను అందుబాటులో ఉంచాలని అన్ని బస్సులలో వికలాంగులకు కేటాయించిన రెండు సీట్లను వికలాంగులే కూర్చునే విధంగా కండక్టర్ కి బాధ్యత ఇవ్వాలని చెప్పడమైనది. ఈ కార్యక్రమంలో జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్, కార్యదర్శి రాజేష్, ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, ఉమ్మడి అనంతపురం జిల్లా కో-ఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి మరియు కళ్యాణదుర్గం అధ్యక్షులు దొనస్వామి పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**బుక్కపట్నం మేజర్ న్యూస్:** పుట్టపర్తి జిల్లా కేంద్రంలో 76 వ భారత రాజ్యంగ ఆమోదం దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు మరియు నియోజకవర్గ కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు మరియు ఇతర దళిత సంఘాల నేతలు పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి గొప్ప రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరూ స్వేచ్ఛ సమానత్వం కుల వర్గ విభేదాలు లేకుండా సామాజిక న్యాయంతో అందరికీ సమాన అవకాశాలు వచ్చేంతవరకు ప్రజలు ప్రభుత్వాలు కృషి చేయాలని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి పుట్టపర్తి కన్వీనర్ రవి నాయక్ రాష్ట్ర ఎస్సీ విభాగం కార్యదర్శిలు రామాంజనేయులు ఎస్.టి.డి నరసింహులు మరియు జిల్లా అధికారప్రతినిధి ఫోటో సాయి జిల్లా




ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు కోగిర గంగాధర్ సాయి నగర్ రామయ్య నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు గంగిశెట్టి నాగేంద్ర మండల్ ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు ఏలేశ్వర శంకరప్ప రంగేపల్లి నరసింహమూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# రాజ్యాంగం ద్వారా దళితులకు రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడు అంబేద్కర్

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా. ఎస్.కె తిరుపాలు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగాన్ని రచించి.. దళితులకు రిజర్వేషన్లను, హక్కులను కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఎస్ కే తిరుపాల్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ గా చరిత్రలో సువర్ణ అక్షరాలతో నిలిచిన పేరు డా.భీమ్ రావు రాంజీ అంబేద్కర్, రాజ్యాంగానికి ఆత్మ,, ప్రజలకు హక్కులు ప్రసాదించిన మహానుభావుడు, సామాన్య దళిత కుటుంబంలో పుట్టి స్వసక్తి తో ఎదిగి తాను అర్జించిన జ్ఞానాన్ని దేశ పౌరుల అభ్యున్నతి కోసం దారపోషణ ప్రజాస్వామ్యవాదనీ తెలిపారు.స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతృత్వం రాజ్యాంగం మనకు ప్రసాదించిన రోజు అని తెలిపారు.రాజ్యాంగం పొందుపరిచిన రిజర్వేషన్లు, హక్కులు,చట్టాలు,రక్షణగా అండగా ఉండడం వల్లే దళితులు స్వేచ్ఛగా,గౌరవంగా,అందరితో సమానంగా మనుషులుగా ఆత్మగౌరవంతో బతుకుతున్నాం అంటే కేవలం రాజ్యాంగమే అని గుర్తుంచుకోవాలని తెలిపారు. దళితులంతా ఐక్యంగా ఉండి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని ఆయన తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాలికకు రూ.10 వేలు ఆర్థిక సహాయం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్న గార్లదిన్నె మండలం కేశవాపురం గ్రామానికి చెందిన ఆంజనేయులు, అరుణ దంపతులకు చెందిన ఏడవ తరగతి చదువుతున్న పెద్ద కుమార్తె 'అక్షయ గ్రేస్ ' అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న అనంతపురం విద్యుత్ శాఖ కు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి. ఎం.రవిశంకర్ తన వంతు సహాయంగా మంగళవారం మండలం తహశిల్దార్ ఈరమ్మ సమక్షంలో రూ.10వేలు నగదును అందజేశారు. గతంలో కూడా కళ్యాణదుర్గం పట్టణంలోని వాల్మీకి సర్కిల్ కు చెందిన చనిపోయిన దంపతులు పూజారి బాలు, చిత్రమ్మ ముగ్గురు పిల్లలు అనాథలుగా మారిన వీరిని చూసి చలించిన రవిశంకర్ వారి కుటుంబాన్ని కూడా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు



# మురడి లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మండలంలోని మురడి పంచాయతీలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం భీమ్ సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం కు పూలమాల వేసి రాజ్యాంగ దినోత్సవం ను జరుపుకున్నారు... యువత మాట్లాడుతూ... దేశ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు.ఎందరో మేధావులు కలిసి మనకు గొప్ప రాజ్యాంగాన్ని అందించారు.అంబేద్కర్ వంటి మేధావులు ఎంతో దూరదృష్టితో రాజ్యాంగం రూపొందించారు. తరువాత రాజ్యాంగ పీఠికను చదివి ప్రజలకు వివరించారు... అనంతరం ప్రజలకు స్వీట్స్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గంగన్న, బసవరాజు, యేసప్ప, శివమూర్తి, సంతోష్, పవన్,హేమంత్, హనుమంత, సోమేశ్, కృష్ణమూర్తి, గంగాధర్ మరియు గ్రామ యువత పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**కూడేరు మేజర్ న్యూస్:-** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కూడేరు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని దళితుల హక్కులను గూర్చి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగా లలితమ్మ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, లక్ష్మన్న, రాజు, మాల మహా నాయకుడు పరమేష్, ఎం ఆర్ పి ఎస్ మండల ఉపాధ్యక్షులు కమ్మూరు రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి గణేష్, బొంబాయి ఓబులేసు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు..



# రాజ్యాంగం వల్లనే దేశ ప్రజల్లో సమానత్వం

## - మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశంలోని అన్ని వర్గాల ప్రజల మధ్య సమానత్వం రాజ్యాంగం వల్లే సాధ్యమైందని మాజీ ఎమ్మెల్సీ డా.ఎం.గేయానంద్ అన్నారు.జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకుందాం,కాపాడుకుందాం"అనే అంశంపై ఆర్ట్స్ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ సహదేవుడు అధ్యక్షతన కామర్స్,పొలిటికల్ సైన్స్ ఎన్ఎస్ఎస్ విభాగాల సహకారంతో సదస్సును నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు స్త్రీలకు పురుషులతో పాటు సమానమైన హక్కులు ఉండేవి కావని,స్త్రీలు ఇంటి నుండి బయటకు రావడం కూడా నేరంగా భావించేవారని వంద సంవత్సరాల క్రితం ఇదే పద్ధతి భారత దేశంలో ఉండేది. కానీ రాజ్యాంగం అములలోకి వచ్చాక వారికి గౌరవప్రదమైన సమానత్వ అవకాశాలు లభించాయని అన్నారు.నాటి భారతీయ ఆచార సాంప్రదాయాలు కులం పేరుతో మనుషులను అణగారిన వర్గాలని విభజించి సమాజానికి వెలపల నెట్టివేయడం జరిగింది.కానీ రాష్ట్రపతి నుంచి సామాన్య మానవుని వరకు అందరూ సమానమే అని భారత రాజ్యాంగం తెలియజేస్తుందన్నారు. ఇదంతా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితమే.కాబట్టి రాజ్యాంగాన్ని అర్థం చేసుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన తెలియజేశారు.రాష్ట్రవ్యాప్తంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు రెండు నెలలపాటు రాజ్యాంగంపై ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విజయలక్ష్మి,బాలాజీనాయక్,సుధాకర్,విష్ణుప్రకాష్ సూగప్ప,పి.కేశవులు జెవివి జిల్లా నాయకులు సాకే భాస్కర్,గాంగేనాయక్, ప్రసాద్ నగర అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి తిరుపాల్ నాయకులు రామిరెడ్డి,రామకృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ద ఉత్సవాలను విజయవంతం చేయాలి

## - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున పిలుపు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** డిసెంబర్ 10న సిపిఐ శతాబ్ద ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు అధ్యక్షతన, ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ సి. మల్లికార్జున మాట్లాడుతూ... భారత రాజకీయ చరిత్రలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 ఏళ్ల ప్రయాణం ఒక అపూర్వ పోరాటగాథ అని పేర్కొన్నారు. 1925లో ప్రజా సమస్యలను అజెండాగా పెట్టుకుని ఏర్పడిన సీపీఐ, కూలీలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, అట్టడుగు వర్గాల హక్కుల కోసం దేశవ్యాప్తంగా భూస్వామ్య అణచివేతకు వ్యతిరేకంగా, కార్మికుల కనీస వేతనాల కోసం, రైతుల రుణమాఫీల కోసం, మహిళల స్వేచ్ఛ%–%భద్రత కోసం, యువతకు ఉపాధి అవకాశాల కోసం నడిపిన పోరాటాలు భారత రాజ్యాంగ విలువలను బలపరిచాయన్నారు . సమానత్వం, సెక్యులరిజం, ప్రజాస్వామ్య రక్షణ వంటి విలువలను కాపాడేందుకు పార్టీ ఎన్నో దశాబ్దాలుగా రాజ్యాంగవ్యాప్త దాడులను ప్రతిఘటిస్తూ ముందడుగు వేసిందన్నారు. అనంతపురం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో పోరాటాల్లో ప్రాణత్యాగం చేసిన అమరుల కుటుంబాలకు ప్రత్యేక సన్మానం ఈ శతాబ్ది ఉత్సవాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ... డిసెంబర్ 10న అనంతపురంలో జరగబోయే శతాబ్ది ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, ప్రజలు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవా, ధనుంజయ, నగర కార్యదర్శి శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్, ఉమామహేశ్వర్, జిల్లా ఆఫీస్ బేరర్స్, చందు, ఆంజనేయులు, వెంకట్ నాయక, రాజు, రాజేష్,వినోద్, తిర్లోక్ సాయి, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి దేవి అమ్మవారి అతిథి గృహాలకు విరాళం



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహాల మండలంలోని చీకరేవులపల్లి గ్రామానికి చెందిన దివంగత పల్లేం వెంకటస్వామి కుమారుడు పళ్లెం నర్సిం హప్ప కుటుంబ సభ్యులు , దాసరి రామకృష్ణ, శివప్ప కుటుంబ సభ్యులు, కొండా శివరాం కుమారులు రమణ, నాగరాజు కుటుంబ సభ్యులు శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి గృహాల నిర్మాణాల కోసం మన ప్రాం చీకిరేవ లపల్లి గ్రామానికి చెందిన కోలార్ జిల్లా ముల్బాగల్ వేముగల్ ప్రాంతాల్లో వ్యాపార రీత్యా స్థిరపడి ఈ ప్రాంతం నుంచి అంచెలంచెలుగా ఎదిగి తెలుగువారి , మన అమడగూరు మండల పేరు ప్రఖ్యాతులు కర్ణాటకలోని కోలార్ లోనే అత్యంత ప్రజాదరణ పొందారన్నారు. శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథుల గృహాలకు ఒక అదనపు గది నిర్మాణానికి అయ్యే ఖర్చు ఒక్కొక్కరు ఒక అదనపు గది నిర్మాణానికి ఆరు లక్షల యాభై వేల రూపాయలు విరాళం బుధవారం ఆలయ ధర్మకర్త పోట్టా పురుషోత్తం రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. గదుల నిర్మాణానికి తక్షణ సాయంగా పళ్లెం నరసింహప్ప లక్ష రూపాయలు , దాసరి రామకృష్ణ, శివప్పలు తక్షణ సాయం , రెండు లక్షల రూపాయలు అందజేశారు. అలాగే కొండ శివరం , కుమారులు రమణ, నాగరాజు లు త 50 వేల రూపాయలు అందజేసినట్లు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి తెలిపారు. దాతలకు ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి కి , ఆలయ కమిటీ సభ్యులు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తన సొంత మండలానికి సొంత గ్రామానికి సేవ చేయాలని ఉద్దేశంతో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి అతిథి గృహాల నిర్మాణానికి ఒక గది నిర్మాణ కి ఒక్కొక్కరు ఆరు లక్షల యాభై వేలు ఆర్థిక సాయం అందించడంపై వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ చౌడేశ్వరి ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బాలసముద్రంలో రైతన్న సేవలో మంచి ప్రభుత్వం' కార్యక్రమం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని బాల సముద్రం రైతు సేవా కేంద్రం పరిధిలో బుధవారం రైతన్న సేవలో మంచి ప్రభుత్వం కార్యక్రమం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేస్తూ ప్రభుత్వ సంక్షేమ చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.పీజీ మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తూ పలు కీలక చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ రెండో విడత నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం వల్ల రైతులకు గణనీయ మైన ఉపశమనమని తెలిపారు.ప్రత్యామ్నాయ విత్తన ఉలవలపై 80 శాతం సబ్సిడీ ప్రకటించడం ద్వారా ప్రభుత్వం రైతుల అభివృద్ధి పట్ల చూపుతున్న కృత నిశ్చయాన్ని వెల్లడించినట్లు పేర్కొన్నారు. రైతుల సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పట్ల గ్రామ రైతులు కృతజ్ఞతలు వ్యక్తం చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో బూత్ కన్వీనర్ శంకరప్ప, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

## రీ సర్వే డి టి ప్రసాద్



**కూడేరు మేజర్ న్యూస్:–** స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు కార్యాలయ సిబ్బంది, అధికారులు సమావేశమై. భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే డి టి ప్రసాద్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాత్వాలను తెలియజేస్తూ రూపొందించిన భారత రాజ్యాంగం ఆమోదించిందని అందుకే నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం గా జరుపుకుంటున్నామని, మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని తెలియజేశారు. న్యాయం, సాంఘిక, ఆర్థిక, రాజకీయ, స్వేచ్ఛ భావన, బావ ప్రకటన, నమ్మకం విశ్వాసం,గౌరవం సమానత్వం అంశాలను పెంచుట,వ్యక్తి హోదా జాతి ఐక్యతసమగ్రతనుపెంపొందించేటేరాజ్యాంగం ఉద్దేశం అని దీన్ని ప్రతి ఒక్కరూ గౌరవించడం మన అందరి కర్తవమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టీ సర్వే డి టి ప్రసాద్, సి ఎస్ డి టి శాంతి కుమారి, మండల సర్వేరు వీఆర్వోలు, తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# రాజ్యాంగ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

## -ఎస్కేయూ ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ



**అనంతపురం మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనంతపురం రూరల్ మండలంలోని శ్రీ క్రిష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ విద్యార్థుల అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. భారత రాజ్యాంగం ప్రాముఖ్యతను విద్యార్థులకు , రాజ్యాంగ విలువలను సమాజంలో విస్తరించడం లక్ష్యంగా ఎం.ఫార్మసీ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు శక్తిమంతమైన రాజ్యాంగం , శక్తిమంతమైన భారత్, ఒకే దేశం ఒకే రాజ్యాంగ వంటి నినాదాలతో విద్యార్థులు ముందుకు సాగి, రాజ్యాంగ దినోత్సవం సందేశాన్ని తెలియజేశారు .ర్యాలీ సందర్భంగా విద్యార్థులు రాజ్యాంగం అందించిన హక్కులు, కర్తవ్యాలు, సమానత్వం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. పి. సత్య సౌమ్య , ఉషా నాయకత్వంలో ర్యాలీ విజయవంతంగా నిర్వహించారు. ఎన్ సిసి ఇన్‌చార్జ్‌లు రాజేష్, పల్లవి కూడా పాల్గొని విద్యార్థులకు మార్గదర్శకం అందించారు.

# తహసిల్దార్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం...

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి లోని తహసిల్దార్ కార్యాలయం, గ్రంథాలయంలో రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ సౌజన్య లక్ష్మి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు , అదేవిధంగా రాజ్యాంగం యొక్క హక్కులను ప్రజలకు తెలియజేశారు ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని అలాంటప్పుడే సమాజంలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు , ప్రజలందరూ వారి వారి హక్కులను సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు , అదేవిధంగా గ్రంథాలయంలో రాజ్యాంగ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో స్థానిక సచివాలయ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహమూర్తి, డిప్యూటీ తహసిల్దార్ కుమార్ రెడ్డి , ఎస్సై నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం




**కదిరి అర్బన్, మేజర్ న్యూస్ :** అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలి నందు భారతదేశ రాజ్యాంగ 76వ సంవత్సర దినోత్సవ వేడుకలు నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం వ్యవస్థాపక అధ్యక్షుడు వేణు గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా బహుజన ప్రజా పరిరక్షణ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్. హరిప్రసాద్ బహుజన్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని రాయాలని ఆనాటి నాయకులు ప్రపంచంలో అనేక దేశాలని సంప్రదించగా భారతదేశానికి రాజ్యాంగం రూపకర్త మీ దేశంలోనే బాబా సాహెబ్ అంబేద్కర్ రూపంలో ఉన్నారు. భావి భారత భవిష్యత్తు ఆలోచించి ప్రతి ఒక్కరికి సరి సమానత్వం ఉండాలని అటువంటి ఆలోచనతో విద్య ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో ప్రతి ఒక్కరికి హక్కు ఉండాలని టువంటి ఉద్దేశంతోనే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు సాధించి పెట్టారన్నారు.అంబేద్కర్ సేవాసమితి కదిరి నియోజకవర్గ కార్యదర్శి నసీమా, శ్రావణి, కార్యవర్గ సభ్యులు ఖలీల్, కార్తీ, అమ్మజాన్, షమీం, మెహతాజ్, రెడ్డప్ప, గంగులమ్మ, తహసీన్, కాంతమ్మ, పుష్ప, జిలేకాబి, బేగం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం అందరికీ సమాన అవకాశాలు కల్పించే గొప్ప అస్త్రం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మబ్బు అశోక వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గం దేశ పురోగతికి పునాది. ఆయన ఆశయాలను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పిలుపునిచ్చారు.అంబేద్కర్ సృష్టించిన రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం అందించేందుకు నిర్మించిన అద్భుత హస్త్రం అని తెలిపారు. రాజ్యాంగ విలువలను యువత అంతర్దృష్టితో అధ్యయనం చేసి అమలు చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కదిరి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు కొండకుమర్ల ముస్తఫా, నరేంద్ర, నిజాం, విద్యాసాగర్ రెడ్డి, భయ్యా రెడ్డి, లక్ష్మిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, ప్రకాష్, హరినాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆదినారాయణ, బీరప్ప, పూల శంకర, సుబ్రహ్మణ్యం, తాహిర్, రమేష్ నాయక్, రమేష్ వేణు, చంద్ర, రవి, గంగాధర్, కుమార్, చంద్ర, గోపాల్ నాయక్, సూర్య నారాయణ,వేమయ్య, కృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవంను ఎస్సీ, ఎస్టీ ప్రజాసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం గార్లదిన్నె మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి విద్యార్థులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పులహారం వేసి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం వైద్య సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలందరూ ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు కూడా రాజ్యాంగానికి గౌరవిస్తూ రాజ్యాంగబద్ధంగా జీవించాలన్నారు. బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాలు తిరిగి వివిధ రాజ్యాంగాలను పరిశీలించి ఎంతో శ్రమపడి సహనముతో భారత రాజ్యాంగాన్ని రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు సమయం లో రాజ్యాంగాన్ని వివరంగా రచించారని తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగం, కావున ప్రతి ఒక్కరు భారత దేశ రాజ్యాంగాన్ని గౌరవించి జీవితంలో ఉన్న స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ డి రవిరాజ్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లోలూరు కుళ్ళాయప్ప, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గార్లదిన్నె కదిరప్ప , ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, నరసింహులు, దేవా, ఆంజనేయులు, తిక్కన్న ,వైద్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా

# అంబేద్కర్ విగ్రహానికి నివాళులు



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 26:** మండల కేంద్రంలో ని అంబేద్కర్ శృతి వనంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దళిత నాయకులు సమాజికవేత్త శివకుమార్ యనమల, జయ కుమార్, నారాయణప్ప, మాట్లాడుతూ భారత రాజ్యాంగం నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రపంచంలో భారత రాజ్యాంగం నేటికీ చెక్కుచెదరకుండా ఉండడానికి కారణం భారత రాజ్యాంగ పితామహుడు, దూర దృష్టి కలిగిన రాజ నీతి అగునుడైన బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రతత్వం వంటి నాలుగు స్తంభాలచే నిర్మితమైన అందులో పొందుపరిచిన సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్యం గణతంత్ర వంటి ఉన్నత భావనాలు భారతీయుల జీవనాడిగా, ఆత్మగా రూపొందిన రాజ్యాంగం మరో వందేళ్లయిన ఈ జగతిలో వర్ధిల్లే విధంగా చేయడమే ప్రపంచ మేధావి, భరతరత్న అవార్డు గ్రహీత అణగారిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి దాగుందని అంబేద్కర్ శృతి వనం దళిత నాయకులు జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ హనుమంతరాయప్ప, నవీన్ కుమార్, దేవరాజు, జె కె నరసింహమూర్తి, మాజీ ఎంపీటీసీ లింగరాజు, డీలర్ నాగరాజు, రామచంద్రప్ప, చెన్నప్ప, శివకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్రగుంటప్ప, నరసింహమూర్తి, రఘు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు...

# ప్రపంచంలోనే గొప్పవి

**- ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విఎం రవిశంకర్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులు.. ప్రపంచంలోనే పకడ్బందీగా రూపొందించబడ్డాయని ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యుత్ శాఖ ఈఈ విఎం రవిశంకర్ పేర్కొన్నారు.బుధవారం నగరంలోని ప్రభుత్వ బిసి జూనియర్ కళాశాల హాస్టల్లో 76వ భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.ముఖ్య అతిథిగా రవి శంకర్ తో పాటు జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి హాజరయ్యారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ రాజ్యాంగము భారతదేశపు ఆత్మ అని గుర్తు చేశారు. భారతదేశంలోని నూట నలభై కోట్ల మంది పౌరులను రాజ్యాంగం ప్రతిరోజు .. ఏదో రూపంలో తెలియజేస్తుందన్నారు. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు భారతదేశం పౌరులకి ఇవ్వబడిందో వాటి విషయంలో అన్ని దేశాల కంటే, ప్రపంచంలోని కూడా భారత దేశంలోనే ప్రాథమిక హక్కులు చాలా మంచిగా పకడ్బందీగా అంబేద్కర్ గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటే భారత రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వకృత్వపు పోటీలువకృత్వపు, క్విజ్ పోటీలు నిర్వహించి.. గెలిచిన వారికి నగదు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎబీసీడబ్ల్యూఓవో సుభాషిని, వార్డెన్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గసిగ వారి పల్లిలో గ్రామసభ నిర్వహించిన పోలీసులు



**బుక్కపట్నం మేజర్ న్యూస్:** బుక్కపట్నం మండలం పరిధిలోని గసిక వారి పల్లి గ్రామంలో బుధవారం సిఐ సురేష్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు సిఐ సురేష్ మాట్లాడుతూ . సైబర్ నేరాలు, పోక్సో చట్టాలు, బాల్య వివాహాలు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాల గురించి తెలుపుతూ మోటార్ సైకిల్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణమూర్తి పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడం

# అందరి బాధ్యత

**- దళిత సైన్యం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి**



**- అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ హక్కులను.. దేశ పౌరుడిగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం రాప్తాడు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి దళిత సైన్యం నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ముత్యాలు మాట్లాడుతూ దేశంలో ప్రజలందరి సమానత్వం కోసం .. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పాటు ఎంతో శ్రమించి.. భారత రాజ్యాంగాన్ని రచించారని, రాజ్యాంగం 1949 నవంబర్ 26న అమల్లోకి వచ్చిందని తెలిపారు. రాజ్యాంగం వల్లే దేశ పౌరులకు హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం కేవలం దినం కాదని, బాధ్యత అని, ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని చదవాలని, అర్థం చేసుకోవాలని, రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత సమగ్ర, ముందు చూపు కలిగినదిగా గుర్తింపు పొందిందని తెలిపారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని, అంబేద్కర్ చూపిన మార్గాన్ని ఆచరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సైన్యం అనంతరం జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి కదరయ్యా, గొల్లపల్లి రాధాకృష్ణ, చర్మాల రాము గంజి నరేష్, బుక్కచెర్ల చెన్నప్ప, మరురు, నాగరాజు, పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

## మదరసాకు వితరణ



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని పుర్కానియా మదరసా కు లింగం ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం ఆ సంస్థ చైర్మన్ డి అల్తాఫ్ భాష ముస్లిం మహిళలు ఎవరైనా మృతి చెందితే వారి గోసుల్ అవసరం కోసం టెంట్ ను వితరణ గావించారు. కార్యక్రమానికి నేనైతే టిడిపి నాయకులు ఎస్ బహవుద్దీన్, హిదాయత్, కౌన్సిలర్ ఇస్మాయిల్, ఖలీమ్, అలి,అబ్బాస్ అలీ, మదరస అకౌంటెంట్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. అల్తాఫ్ టెంట్ వితరణగా ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు.

# కార్మిక హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

## - జిల్లా కార్మిక,రైతు సంఘాల నాయకులు డిమాండ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం నగరంలోని కృష్ణకళామందిర్ నుంచి ర్యాలీ నిర్వహించి ఎల్ఐసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు లు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలో వచ్చిన తరువాత పూర్తిగా కార్మిక,రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు,గడిచిన 11 సంవత్సరాల కాలంలో అదాని, అంబానీ సేవలో ఉంటూ కార్పొరేటు సంస్థలకు పెద్దపీట వేస్తున్నారన్నారు,వారి మోచేతి నీళ్లు తాగే విధంగా నరేంద్రమోడీ వ్యవహరిస్తూ కార్మిక,రైతు వర్గానికి ద్రోహం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు.గత 5 సంవత్సరాల నుండి కార్మికులు దేశవ్యాప్తంగా లేబర్ కోడ్స్ రద్దు చేయాలని పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని యజమానులకు ఊడిగం చేసే లేబర్ కోడ్స్ దేశవ్యాప్తంగా అమలయ్యే విధంగా నోటిఫికేషన్ విడుదల చేయడానికి తీవ్రంగా ఖండించారు.స్వతంత్రం రాక పూర్వం నుంచి ఈ దేశంలో ఉన్న 44 కార్మిక చట్టాల్ని కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి అనేక ఉద్యమాల ద్వారా సాధించిన




చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేయడం అంటే కార్మిక వర్గానికి ద్రోహం చేయడం తప్ప మరి ఒకటి కాదన్నారు.రైతులు ప్రాణాలు లెక్కచేయకుండా వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయాలని డిల్లీ కేంద్రంగా ఉద్యమం చేస్తే మూడు నల్ల చట్టాలు రద్దు చేస్తున్నామని ప్రకటించి దొడ్డిదారిన అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు,రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు, రైతులకు ఇచ్చిన ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదన్నారు,ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్వి నాయుడు,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం,ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు,నగర అధ్యక్షులు చిరంజీవి,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,చేతివృత్తుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమయ్య,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి జాబితాను రద్దు చేయాలి..

## కలెక్టర్‌కు విన్నవించిన దాసగానిపల్లి కుళ్లాయప్ప

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-వీ నుండి గ్రేడ్-ఐవీ పదోన్నతుల్లో జరిగిన రిజర్వేషన్ ఉల్లంఘనల పట్ల ఎస్సీ జనసంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప అసహనం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల విడుదలైన పదోన్నతి జాబితాలో షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ ప్రకారం మాదిగ (ఎస్సీ-రెండు) వర్గానికి కేటాయించిన ఆరు గుంటల పది ఐదు వంతుల రిజర్వేషన్ అన్యాయంగా అమలు చేయకపోవడం వల్ల మాదిగ వర్గానికి చెందిన అనేక మంది అర్హులైన ఉద్యోగులు బాధితులుగా మారారన్నారు. సంఘ సంక్షేమ శాఖ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు నంబరు 65 తేదీ 28-మే-2009 ప్రకారం ఎస్సీ రిజర్వేషన్‌ను ఎస్సీ-ఒకటి, ఎస్సీ-రెండు, ఎస్సీ-మూడు వర్గాలుగా విభజించి ప్రమోషన్లలో తప్పక అమలు చేయాలని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ప్రస్తుత పదోన్నతుల్లో ఈ వర్గీకరణను పూర్తిగా నిర్లక్ష్యం చేసి రోస్టర్ వివరాలను గోప్యంగా ఉంచడం జరిగిందన్నారు. మాదిగ వర్గానికి ఇవ్వాల్సిన రిజర్వేషన్‌ను



అమలు చేయకపోవడం రాజ్యాంగబద్ధ హక్కుల పట్ల అవమానకరమైన చర్యగా పేర్కొన్నారు. తమ అభ్యంతరాల తరువాత కౌన్సిలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం, అధికారులు రిజర్వేషన్ ఉల్లంఘనను పరోక్షంగా అంగీకరించినట్లే భావిస్తున్నామని తెలిపారు. రిజర్వేషన్ చట్టాలు, సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు న్యాయసూత్రాల ప్రకారం అమలులో ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రమోషన్ జాబితాను తక్షణమే రద్దు చేసి, రోస్టర్ వివరాలతో పారదర్శకంగా కొత్త ప్రమోషన్ జాబితాను విడుదల చేసి, మాదిగ (ఎస్సీ-రెండు) వర్గానికి కేటాయించిన రిజర్వేషన్ హక్కులను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ప్రజా సంఘాల నాయకులు, అన్యాయానికి గురైన ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

# సోషలిజంతోనే సమానత్వం

## - ఐక్యతోనే సోషలిజం సాధింగలం

## సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** తార తమ్యాల్లేని సమసమాజ నిర్మాణం సోషలిజంతోనే సాధ్యమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో 'సోషలిజం ఔన్నత్యం-సామ్రాజ్యవాద ప్రమాదం' అన్న అంశంపై నగరంలోని లలిత కళాపరిషత్ హాలులో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముందు నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి టవర్‌క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు రెడ్‌షర్టు వాలంటీర్ల ప్రదర్శన జరిగింది.సోషలిజం అంటే ఏమిటన్నది 1917లో రష్యాలో జార్ చక్రవర్తిని పదవీచ్యుతిని చేసి కార్మికులు, కర్షకులు రాజ్యాధికారం చేపట్టారని తెలిపారు. అప్పటి నుంచి 50 ఏళ్లపాటు రష్యాలో సోషలిస్టు ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందన్నది పరిశీలిస్తే సోషలిజం గొప్పతనం అర్థమవుతుందని చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి, ఇలా అన్ని రంగాల్లో సమానత్వం సాధించిందని గుర్తు చేశారు. భారతదేశంలోనూ అసమానతలు, దోపిడీలేని సోషలిస్టు నిర్మాణం జరగాలని అనేక ఏళ్లుగా ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆ ఆకాంక్షను నిజం చేసుకోవాలంటే పేదలంతా






ఐక్యమై నిలబడాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఉపాధిలేమి, నిరుద్యోగం, నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు కలగాలంటే సోషలిజం ఒక్కటే మార్గమని సూచించారు. ఆ దిశగా ప్రజలు పోరాడాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ దేశంలో ప్రజా సమస్యలను ఈ పాలకులు పట్టించుకునే పరిస్థితుల్లో లేరని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు ప్రజా సంపదను దోచిపెట్టడం పనుల్లో పాలకులు నిమగమయ్యారన్నారు. ప్రధానమంత్రికి అత్యంత సన్నిహిత మిత్రుడైన గౌతమ్ ఆదానీ 2014కు ముందు వరకు దేశంలో వంద మంది సంపన్నుల జాబితాలో కూడా లేరని గుర్తు చేశారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో పది లక్షల ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ఈ ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ఈ ప్రభుత్వాలు ఉంటున్నాయన్నారు. ఒకవైపు రైతులు గిట్టుబాటు ధర లేక పంటలు పండించి కూడా నష్టపోయే పరిస్థితులుంటున్నాయన్నారు. సరైన విద్యలేదు. వైద్యం లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ బాధలన్నింటికీ పరిష్కారం పాలకులు మారితే కాదని ప్రభుత్వ విధానాలు మారాల్సిన అవసరముందన్నారు. ఈ పెట్టుబడీదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయం సోషలిజమేనని, దాని సాధన కోసం అందరం కలసికట్టుగా పనిచేయాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఒ.నల్లప్ప, రాష్ట్ర నాయకులు జి.ఓబుళు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరంగయ్య, నాగేంద్రకుమార్, నాయకులు ఆర్వి.నాయుడు, వెంకటనారాయణ, చంద్రిక, యమున, టి.రామాంజినేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, కృష్ణమూర్తి నగర నాయకులు ముర్తుజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు వైద్య పరీక్షలు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని సిజి ప్రాజెక్టు గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ధర్మరాజు ఆదేశాల మేరకు మొత్తం 365 మంది విద్యార్థినులకు రక్త గ్రూపులు, హిమో గ్లోబిన్ పరీక్షలు నిర్వహించినట్లు హెల్త్ సూపర్వైజర్ సూర్య నారాయణ రెడ్డి తెలిపారు. అనంతరం రక్త గ్రూపుల ప్రాధాన్యత, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేరీ, ల్యాబ్ టెక్నీషియన్ బాలకృష్ణారెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు మోహన్ రెడ్డి, ముసలి రెడ్డి, ఏఎన్ఎంలు పద్మావతి, ఆశాలు శివమ్మ, అమరావతి, రమణమ్మ, ముత్యాలమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పరిగి జనసేనలోకి చేరిన 50మంది యువకులు



**పరిగి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో జనసేనా ఓ సంచలనం. జనసేన అధినేత పవన్ కళ్యాన్ ఆధ్వర్యంలో పార్టీ కూటమితో కలిసి అధికారంలోకి వచ్చింది. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అనంతపురం సప్తగిరి సర్కిల్ జనసేన కార్యాలయంలో జనసేన ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టిసి వరుణ్ గారి సమక్షంలో పరిగి జిల్లా జాయింట్ కార్యదర్శి శివ గారి ఆధ్వర్యంలో పరిగి మండలంలో 50 మంది యువకులు నాయకులు కండువా ధరించి అధికారికంగా జనసేనలో చేరారు. జిల్లా జాయింట్ కార్యదర్శి మదశివ మాట్లాడుతూప్రజల బాగోగులు చూడటం ప్రతీ జనసైనికుడి కర్తవ్యం అని తెలిపారు.పవన్ కళ్యాణ్ మాకు నేర్పించిన పాఠం అదేనని ఆయన అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నందున ఎంత వరకూ మంచి చేయగలం అని మాత్రమే ఆలోచించడ%శీ% అని పార్టీలో చేరిన వారికి సూచించారు. పార్టీలో చేరిన నాయకులు పార్టీకి తగినట్టుగా పని చేయడం, క్రమశిక్షణతో ఉండటం అవసరం అని తెలిపారు. పార్టీలో చేరిన వారు 108 నరసింహమూర్తి శ్రీధర్ జగదీష్ ప్రసన్న సంజీవరావు నారాయణప్ప ఓబులేష్ నాగభూషణం జయరామప్ప నవీన్ రెడ్డి తదితరులు చేరారు.

# రాజ్యాంగం ద్వారానే సమాన హక్కులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరంలోని పెన్నర్ భవన్ వెనకవైపు ఉన్న ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ భవనంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జిపిఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. జిపిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గర్మా మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.రాజ్యాంగంలో రాసినటువంటి చట్టాలను అనుసరించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, సంక్షేమ పథకాలు అయితేనేమి, ఎస్సీ ఎస్టీలకు ఉద్యోగాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.బాలాజీ నాయక్ , రాష్ట్ర నాయకులు ఎం. శ్రీనివాసులు నాయక్,ప్రసాద్ నాయక్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 76 రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-** పట్టణం లోని విశ్రాంత ఉద్యోగుల భవనములో బుధవారం 76వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున ,తిప్పేస్వామి కృష్ణయ్య చౌదరి పాండురంగ ,అంజన్నప్ప ,నాగరాజు ,విజయ్ కుమార్ ,రామాంజనేయులు ఇలియాజ్ లు పాల్గొన్నారు.



# వైయస్ జగన్ పై తప్పుడు ప్రచారాలు తగదు

## వైసీపీ సీనియర్ నేత చవ్వా రాజశేఖర్ రెడ్డి
## చర్యలు తీసుకోవాలంటూ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** కొంత మంది ఉద్దేశపూర్వకంగా మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని వైసీపీ సీనియర్ నాయకులు, చిత్తూరు పార్లమెంట్ అబ్జర్వర్ చవ్వా రాజశేఖర్‌రెడ్డి, వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షులు గాజుల ఉమాపతిలు రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను చంపడానికి కుట్ర చేస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిపై పోలీసు యంత్రాంగం ప్రత్యేక నిఘా ఉంచి సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది వ్యక్తులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాజేష్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనిల్‌కుమార్ గౌడ్, ట్రేడ్ యూనియన్ నాయకులు రషీద్ ఖాన్, పురపాలక సంఘం సెక్రటరీ శ్రీనివాసులు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, న్యాయవాది గౌని నాగన్న, వైసీపీ ఆర్‌టీఐ విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, లీగల్ సెల్ నగర అధ్యక్షులు వెంకటరాముడు, సీనియర్ న్యాయవాదులు నాగరాజ బాబు, నారప్పరెడ్డి, నాగేంద్ర, మహిళా న్యాయవాదులు పద్మావతి, కలితారెడ్డి, జ్యోతి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఐ.ఎస్.బి 3వ రాష్ట్ర మహాసభలను

# జయప్రదం చేయండి

### ఏ.ఐ.ఎస్.బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** డిసెంబర్ 10,11 తేదీలలో అనంతపురం నగరంలో జరగనున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) 3 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏ.ఐ.ఎస్.బి జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి పిలుపునిచ్చారు. బుధవారం అనంతపురం జిల్లా కార్యాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర మహాసభల పోస్టర్ లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా పృథ్వి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ ప్రభుత్వవిధానాల నుండి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి, గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునేందుకు అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి)3వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 10,11 తేదీలలో అనంతపురం నగరంలో జరగున్నాయని వారు తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని వారు తెలిపారు. 10వ తేది అనంతపురం నగరంలో జరగనున్న విద్యార్థి ప్రదర్శనలో విద్యార్థి లోకం పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నాయకులు నరేష్,మనోజ్ ఇంతుయాజ్, మనోహర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

